విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 10-01-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 107 పేజీలు : 8 వెల : 1 రూపాయి

సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యం : సీఎం జగన్

● ఘనంగా అమ్మఒడి పథకం ప్రారంభం ● ఫిబ్రవరి 9లోపు నమోదు చేసుకోండి

● ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్ రెడ్డి

చిత్తూరు: చదువు అనేది పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా పేర్కొన్న విద్యను ప్రతీ చిన్నారికి అందించేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదింటి తల్లులు, పిల్లలకు అండగా ఉండేందుకు 'జగనన్న అమ్మఒడి' పథకాన్ని తీసుకు వచ్చామని పేర్కొన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న అమ్మఒడి' పథకాన్ని గురువారం సీఎం వైఎస్ జగన్ అధి కారికంగా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలను బడికి పంపుతున్న ప్రతీ పేదింటి తల్లికి ఏటా 15 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. చదువుకోవాలంటే ముందు కడుపు నిండాలని.. తల్లులకు ఆర్థికంగా భరోసా ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ఏడాది విద్యార్థులకు 75 శాతం హాజరు ఉండాలనే నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నామని.. అయితే వచ్చే సంవత్సరం నుంచి తప్పనిసరిగా 75 శాతం అటెండన్స్ ఉంటేనే పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. అమ్మ ఒడి పథకం ద్వారా దాదాపు 43 లక్షల మంది తల్లులకు లబ్ధి

తరువాయి 2లో..

వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి

సీఎం జగన్ నిర్ణయాలను స్వాగతిస్తున్నాం

అమరావతి రైతులకు న్యాయం చేయాలి

రాజధాని పేరుతో టీడీపీ రాజకీయ కుట్రలను ఖండిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి

విశాఖపట్నం: రాష్ట్ర విభజన అనంతరం అన్ని రంగాల్లోనూ వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే వికేంద్రీకరణతోనే సాధ్యమౌతుందని, ఒకే ప్రాంత అభివృద్ధి కాకుండా అన్నీ ప్రాంతాలు అభివృద్ధి చెందిననాడే రాష్ట్రం పురోగతి చెందుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి తెలియజేశారు. గురువారం సాయంత్రం స్థానిక వీజేఎఫ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రమణికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాల అభివృద్ధి కొరకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున ఉత్తరాంధ్ర ప్రాంత వాసిగా తాను మనస్ఫూర్తిగా మద్దతు తెలియజేస్తున్నట్లు రమణకుమారి తెలియ జేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 13 జిల్లాల్లో ఏడు జిల్లాల వెనుకబడే ఉన్నాయని అందులో ఉత్తరాంధ్రలో ఉన్నటు వంటి మూడు జిల్లాలు అయిన విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని అప్పట్లో శ్రీకృష్ణ కమిటీ తెలియజేసిందని విశాఖను

తరువాయి 2లో..

ముగ్గురు ఉగ్రవాదుల అరెస్ట్

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశారు. ఢిల్లీ స్పెషల్ పోలీసులు ముగ్గురు ఉగ్రవాదులను గురువారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న ఢిల్లీలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో కలకలం రేగింది. ఢిల్లీలోని వజీరాబాద్ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన ఓ ఎన్‌కౌంటర్ తర్వాత ఐఎస్ఐఎస్‌తో సంబంధాలున్న ముగ్గురు ఉగ్రవాదులు పట్టుబడినట్టు ఢిల్లీ పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

పేద విద్యార్థులకు వరం అమ్మఒడి

ఆర్‌అండ్‌బి మంత్రి ధర్మాన కృష్ణదాస్

విశాఖపట్నం: పేద విద్యార్థులు అందరికీ విద్యను అభ్యసించేందుకు అమ్మ ఒడి పథకం వరమని రోడ్లు భవనాల శాఖ మంత్రికృష్ణదాస్ పేర్కొన్నారు. గురువారం కశింకోట పెదగుమ్మం వద్ద శారదానది పైరూ. 3 కోట్ల తో నిర్మించే రహదారి వంతెనకు ఆయన శంఖస్థాపన చేశారు. దశాబ్దాల మండల ప్రజల కోరిక తీర్చడానికి సంకల్పించిన శాసన సభ్యులు గుడివాడ

తరువాయి7 లో..

పేదలకు జగనన్న మరో వరం అమ్మ ఒడి

పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం కోటపాడు జనవరి 9: రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు వారి తల్లులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి అనే పథకాన్ని అందించడం వరమని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కే కోటపాడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి అమ్మ ఒడి పథకం ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అమ్మ ఒడి మొదటి దశ లబ్ధిదారులుగా 43 లక్షల మంది తల్లులకు రూ.6455 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో గుర్తించిన 3 లక్షల 93 వేల మంది తల్లులకు రూ.589 కోట్ల 36 లక్షలు, మాడుగుల నియోజకవర్గం లో 21,351 మందికి 32 కోట్ల రెండు లక్షల రూపాయలు వారివారి ఖాతాలలో జమ చేస్తున్నట్లు వెల్లడించారు.జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో చాలా మంది పిల్లలు మధ్యలోనే బడి మానివేయడం దానికి గల కారణాలను కనుగొన్నారు అన్నారు. పేదరికమే దీనికి కారణం అని గ్రహించిన ఆయన అమ్మఒడి పథకం ద్వారా పిల్లలను చదివించు కునేందుకు ప్రతి తల్లికి ఏడాదికి రూ 15,000 లను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ ఎయిడెడ్ పాఠశాలలోని జూనియర్ కళాశాల లోనూ ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకున్న నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని ఆధునీకరించి మరింత పౌష్టిక రమైన ఆహారాన్ని అందించనున్నట్లు, పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులను నాడు-నేడు కార్యక్రమం కింద కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కూడా పోటీ పరీక్షలలో విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ సౌకర్యాలు అన్నింటినీ సద్వినియోగ పరచుకొని పేద విద్యార్థులు చదువులలో రాణించి డాక్టరు, కలెక్టర్లు కావాలని ఆయన ఆకాంక్షించారు. మాడుగుల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు స్వాగత ఉపన్యాసం ఇస్తూ కుటుంబంలో పిల్లలను చదివించి

తరువాయి 2లో..

అన్ని ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం: బొత్స

తాడేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అమ్మ ఒడి' పథకంపై మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశంసలు కురిపించారు. అమ్మ ఒడి ఒక చరిత్ర అని, ఈ పథకం ద్వారా 42 లక్షల 12 వేల మంది తల్లులకు దాదాపుగా రూ.6318 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని ఆయన అన్నారు. తాడేపల్లిలో పార్టీ కార్యాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రం ప్రారంభించని

తరువాయి 7లో..

పేద చిన్నారుల విద్యకు అండగా అమ్మ ఒడి శాసన సభాపతి

శ్రీకాకుళం : చిన్నారుల విద్యకు అండగా అమ్మ ఒడి పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. అమ్మ ఒడి కార్యక్రమాన్ని ఆమదాలవలసలో శాసన సభాపతి గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేద చిన్నారుల చదువుల గూర్చి ఆలోచించిన ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పేద విద్యార్థుల తల్లులకు ప్రతి సంవత్సరం రూ.15 వేలు అందించడం విప్లవాత్మకమని పేర్కొన్నారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పాఠశాలలకు పంపిస్తున్న పేద కుటుంబాల తల్లులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకు రూ.6456 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. దాదాపుగా 43 లక్షల మంది తల్లులకు, 82 లక్షల మంది చిన్నారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రవేశపెట్టడం జరిగిందని, తెలుగు తప్పనిసరి సబ్జెక్టుగా చదవాలని ఆయన అన్నారు. మన బడి నాడు నేడు కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 45 వేల ప్రభుత్వ పాఠశాలలు, 471 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 151 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 3287 ప్రభుత్వ హాస్టళ్ళ రూపురేఖలు మారనున్నాయని సభాపతి చెప్పారు. జనవరి 21వ తేదీ నుండి కొత్త మెనూ అమలుకు ప్రభుత్వం నాంది పలుకుతుందని పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం క్రింద ఫీజు రీఇంబర్సుమెంటు కల్పించడం జరుగుతుందని చెప్పారు. జగనన్న వసతి దీవెన క్రింద వసతితోపాటు భోజన ఖర్చులకు ప్రతి ఏటా రూ.20 వేలను రెండు దఫాలుగా చెల్లించుటకు ఏర్పాట్లు చేస్తుందని సీతారాం చెప్పారు. ఈ కార్యక్రమాలను ప్రతి కుటుంబం ఉపయోగించుకుని సంపూర్ణ అక్షరాస్యత దిశగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. అక్షరాస్యత సమాజం వలన ఉపయోగాలు గుర్తించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ అమ్మ ఒడి కార్యక్రమం చక్కటి కార్యక్రమమన్నారు. జిల్లాలో ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు 4,35,948 మంది ఉండగా, ఈ విద్యార్థులలో అర్హత గల తల్లులు 2,41,562 మంది ఉన్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఏ.భార్గవ తేజ, జిల్లా విద్యా శాఖ అధికారి కె. చంద్రకళ, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, ఆమదాలవలస జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఊన్న నారాయణరావు., తమ్మినేని చిరంజీవి నాగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి కృషి

శ్రీకాకుళం : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్) అభివృద్ధికి కృషి చేస్తామని శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావు తెలిపారు. సర్వజన ఆసుపత్రిలో రూ.23 లక్షలతో ఆధునీకరించిన నేత్ర వైద్య విభాగం భవనాన్ని, ఎస్.ఎన్.సి.యు,పి.ఐ.సి.యు భవనాలను జిల్లా కలెక్టర్ జె నివాస్ తో కలసి ప్రారంభించారు. వార్డులలో నూతనంగా ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ప్రధానమై ఆసుపత్రి జిజిహెచ్ అన్నారు. దీనిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్థాయి అబివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పేద ప్రజానీకం అధికంగా ఉపయోగించుకునే ఆసుపత్రిని మంచి స్థితిలో ఉంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆసుపత్రి సిబ్బందికిగాని, రోగులకు గాని ఎటువంటి అసౌకర్యం ఉండరాదని ఆయన పేర్కొన్నారు. నర్సింగు కళాశాలలో సిబ్బంది పూర్తి స్థాయిలో ఉండేందుకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.కృష్ణవేణి, ఆసుపత్రి సూపరింటిండెంట్ డా.ఏ.కృష్ణమూర్తి, శ్రీకాకుళం పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు అంధవరపు వరం, ఎం.వి.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

కోలా దుర్గకు పితృ వియోగం

పిఠాపురం : తూ.గో.జిల్లా పిఠాపురం గ్రామస్థులు కోలా.దుర్గ తండ్రి పెదిరెడ్డి.నాగేశ్వరరావు ఇటీవల కొంత కాలముగా అనారోగ్యంతో పిఠాపురంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందుచున్నారు.అయితే బుధవారం తెల్లవారు జామున తీవ్ర ఆయాసము రావడంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యము చేయించి మెరుగైన వైద్యము కొరకు కాకినాడ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన రాత్రి 8 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు.ఆయన అకాల మృతి కుటుంబ సభ్యులు తీరని లోటు.ఆయన మృతి పట్ల కోలా.దుర్గ కుటుంబ సభ్యులు తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు.అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గం జనసేన అభ్యర్థి శ్రీమతి మాకినీడి.శేషుకుమారి కోలా.దుర్గ తండ్రి అకాల మరణానికి తమ సంతాపాన్ని తెలియజేసి,ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఏబీవీపీ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడుగా గజ్జి రాజు

భీమునిపట్నం : అఖిల భారతీయ విద్యా పరిషత్ ఏబీవీపీ 38వ రాష్ట్ర మహాసభలు అనంతపురంలో ఈ నెల 4 5 6 తేదీల్లో ఘనంగా నిర్వహించారు ఈ 38వ రాష్ట్ర మహాసభల్లో తగరపువలస శ్రీ కృష్ణ డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం ఎంపీసీ చదువుతున్న నేరెళ్ల వలస కు చెందిన గజ్జి రాజు ను రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనట్లు జిల్లా కన్వీనర్ లోడ గల అచ్చిబాబు తెలిపారు ఈ సందర్భంగా గజ్జి రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థులతో మమేకమై ఆయా విద్యార్థుల యొక్క సమస్య లు తెలుసుకొని పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

పేద చిన్నారుల విద్యకు భరోసా అమ్మ ఒడి

శ్రీకాకుళం : పేద చిన్నారుల విద్యకు భరోసాగా అమ్మ ఒడి కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ అన్నారు. పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'జగనన్న అమ్మ ఒడి' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించుటకు పరిసరాలు బాగుండాలని, సరైన సదుపాయాలు, ఆహారం ఉండాలని అన్నారు. ఆంగ్లంపై మక్కువతో ప్రైవేటు పాఠశాలలకు చిన్నారులను చేర్చుతున్నారని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన చేయడం జరుగుతుందని చెప్పారు. తెలుగు విధిగా చదవాలని మంత్రి అన్నారు. అంగ్లం లేకపోతే పోటీ పరీక్షల్లో వెనుకబాటులో ఉంటునారని అందుకే ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. పాఠశాలల ఆధునీకరణను నాడు నేడు కార్యక్రమంలో చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులు తమకు విద్య లేదని కనీసం తమ పిల్లలు బాగా చదువుకోవాలని తద్వారా మన కుటుంబం బాగుపడాలని కోరుకుంటారని మంత్రి అన్నారు. దీనిని నిజం చేయుటకు ముఖ్య మంత్రి అండగా నిలిచారని చెప్పారు. పాదయాత్రలో భాగంగా ప్రజల కష్టాలను తెలుసుకున్న ముఖ్య మంత్రి నాన్నగారి ఆశయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తాను, నేనున్నాను అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. పేద కుటుంబాలకు సంపూర్ణ రక్షణ కల్పించాలని అమ్మ ఒడి ప్రవేశ పెడుతూ తల్లుల ఖాతాలో రూ.15 వేలు వేయడం జరుగుతుందని చెప్పారు. దశల వారీగా వివిధ కార్యక్రమాలు విద్యార్థులకు అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయని అత్యంత ప్రాధాన్యతను ముఖ్య మంత్రి కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలని, వెయ్యి రూపాయలు దాటిన వైద్యానికి ఆరోగ్య శ్రీలో చేర్చడం జరిగిందని అన్నారు. నరసన్నపేట సి.హెచ్.సి 50 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పటికి సౌకర్యాలు లేవని దానిని 100 పడకల ఆసుపత్రిగా మార్చుతూ రూ.12.60 కోట్లు మంజూరు జరిగిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా, మత్స్యకార భరోసా, కౌలు రైతుకు సహాయం, నేతన్న నేస్తం, వాహన మిత్ర వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం అన్నారు. దిశ చట్టంను తీసుకువచ్చి ఆడ పిల్లలకు భరోసా ఇచ్చారని చెప్పారు. దేశంలోనే ఇది చారిత్రాత్మకమని పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి కె.చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు 4,35,948 మంది ఉండగా, ఈ విద్యార్థులలో అర్హత గల తల్లులు 2,41,562 మంది ఉన్నారని చెప్పారు. వారందరికి అమ్మ ఒడి కార్యక్రమం క్రింద నగదు బ్యాంకులో జమ అవుతుందని చెప్పారు. జిల్లాలో 1231 పాఠశాలల్లో నాడు నేడు కార్యక్రమం క్రింద వసతులు సమకూరుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా సహకార అధికారి కె.వెంకట రావు, మండల అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

సత్యదేవుని దర్శించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి.రామ్ కుమార్

అన్నవరం.... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ఇటీవలే కాకినాడ బిజేపి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన చిలుకురి.రామ్ కుమార్ దర్శించుకున్నారు.ఆయన ఇటీవలే కాకినాడ బిజేపి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన ఈయన సంస్థాగత ఎన్నికలలో భాగంగా అన్నవరం విచ్చేసారు. ఈయన వెంట బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామర్సు.చిరంజీవి రావు,ఊట.సోమరాజు, ఆదట్రా.శ్రీరామ్ పాల్గొన్నారు.వీరు సత్యదేవుని దర్శనం అనంతరం స్థానిక రాఘవేంద్ర రెసిడెన్సీలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఇటీవల జరిగిన జిల్లా పార్టీ ఎన్నికల గురించి మరియు పౌరసత్వ సవరణ చట్టం అవగాహన కొరకు పార్టీ చేస్తున్న ర్యాలీ,సమావేశాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామర్సు చిరంజీవి రావు,శంఖవరం మండల బిజేపి అధ్యక్షుడు పడాల.నాగేశ్వరరావు,ఊట. సోమరాజు, చిట్ర.శ్రీను,ఆదట్రా. శ్రీరామ్,వీరబాబు,సప్ప. మణికంఠ తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యం : సీఎం జగన్

చేకూరుతుందని... అర్హత ఉండి లబ్ధి పొందని తల్లులు ఫిబ్రవరి 9లోపు నమోదు చేసుకోవాలని సీఎం జగన్ ఖ్లిష్టి చేశారు.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం, ఆయాల జీతాల పెంపు, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ మార్పుల గురించి సీఎం జగన్ ప్రజలకు వివరించారు.

అప్పుతో సంబంధం లేదు..

'అమ్మ ఒడి చిత్తూరులో ప్రారంభించడం నా అద ృష్టంగా భావిస్తున్నా. ఈ పథకం చిన్నారులు, వారి తల్లిదండ్రులకు అంకితం. నా పాదయాత్రలో అనేక విషయాలు తెలుసుకున్నా. పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకూడదని భావించాను. అందుకే అమ్మ ఒడి పథకం తీసుకువచ్చాం. ఈ పథకం కింద దాదాపు 43 లక్షల మంది తల్లులు, 82 లక్షల మంది పిల్లలకు మేలు చేకూరుతుంది. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు వరుసగా ప్రతీ ఏడాది తల్లుల అకౌంట్‌లో పదిహేను వేలు జమ అవుతాయి. బ్యాంకుల్లో అప్పులు ఉన్నా వాటికి ఈ సొమ్మును జమచేయకుండా బ్యాంకర్లతో మాట్లాడాం. అప్పుతో సంబంధం లేకుండా డబ్బు తీసుకునేలా అధికారులతో మాట్లాడాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

అదేవిధంగా.. ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల మాధ్యమం దిశగా అడుగేస్తున్నామని.. అయితే ఆంగ్ల మాధ్యమంపై ప్రజల ఆకాంక్ష చంద్రబాబుకు, సినిమా యాక్టర్‌కు పట్టడం లేదని సీఎం జగన్ విమర్శించారు. తెలుగు మీడియం కావాలనే నేతలెవరూ తమ పిల్లలను ఆ మీడియంలో చదివించడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1-6 తరగతుల వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి.. ఆ తర్వాత ఒక్కో తరగతి చొప్పున ప్రవేశపెడుతూ...నాలుగేళ్లలో పూర్తి స్థాయిలో అమలు చేస్తామని వెల్లడించారు. నాలుగేళ్లలో పిల్లలు బోర్డు పరీక్షలు ఇంగ్లీష్ మీడియంలో రాసే పరిస్థితి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలో తెలుగు మీడియం పిల్లలకి కొన్ని ఇబ్బందులు వస్తాయి గనుక.. వాటిని అధిగమించేలా బ్రిడ్జ్ కోర్సులు తీసుకుని వస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల కోసం శిక్షణా కోర్సులు ప్రవేశపెడతామన్నారు. తద్వారా 2040నాటికి మన పిల్లలు ప్రపంచలో ఎక్కడికైనా పోటీ పడగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేగాకుండా తెలుగు తప్పనిసరి సబ్జెక్ట్ చేస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ బడుల్లో సిలబస్ మార్చనున్నామని పేర్కొన్నారు.

సోమవారం అన్నం, పప్పుచారు.. ఆయాల జీతం పెంపు..

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో మార్పులు తీసుకువస్తున్న సీఎం జగన్ తెలిపారు. సోమవారం- అన్నం, పప్పుచారు, ఎగ్ కర్రీ, స్వీటు, చిక్కీ.. మంగళవారం- పులిహోర, టొమాటో పప్పు, ఉడికించిన గుడ్డు... బుధవారం- వెజిటబుల్ రైస్, ఆలూ కుర్మా, ఉడికించిన గుడ్డు, స్వీట్, చిక్కీ.... గురువారం కిచిడీ, టొమాటో చట్నీ, ఉడికించిన గుడ్డు.. శుక్రవారం- అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, స్వీట్, చిక్కీ.... శనివారం- అన్నం, సాంబారు, స్వీట్ పొంగల్ ఉండేలా మెనూ రూపొందిస్తున్నాం. ఈ నేపథ్యంలో మెనూ మార్పు ద్వారా రూ. 200 కోట్లు అదనపు భారం పడుతుంది. అయినా పిల్లల కోసం ఆ ఖర్చును సంతోషంగా భరిస్తాం. దేశ చరిత్రలోనే పిల్లలు చదువుకోసం ఎవరూ ఇంతటి ప్రాధాన్యం ఇవ్వలేదని అందరూ అంటున్నారు'సీఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా... మధ్యాహ్నం భోజనం పెట్టే ఆయాల జీతాలు వెయ్యి రూపాయల నుంచి రూ. 3 వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. దీని ద్వారా ఖజానాపై రూ. 160 కోట్లు అదనపు భారం పడుతుందని.. అయినప్పటికీ దానిని చిరునవ్వుతో స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు.

వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి

రాజధానిగా చేయడానికి తగినన్ని వనరులు ఉన్నాయిని కమిటీ నిర్ణయాలను నాటి తెలుగుదేశం పార్టీ పెద్దలు పెడచెవిన పెట్టారని విజయవాడ ప్రాంతంలో అమరావతిని రాజధానిగా చేయటంలో నాటి సీఎం చంద్రబాబు నాయుడు స్వార్థపూరితమైన కుటుంబ వ్యాపార లావాదేవీలే కారణమని ఆయన అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే చాలా దారుణంగా ఉందని మరల అమరావతిలో డబ్బులు పెట్టి కొత్తగా రాజధాని తయారు చేసే కన్నా రాజధాని సరిపడా అన్ని సదుపాయాలు వనరులు ఉన్న విశాఖపట్నం రాజధాని చేయడం సరైన నిర్ణయమని రాష్ట్రంలో మూడు రాజధాని ఉండడం వల్ల అన్ని జిల్లాలు అభివృద్ధి చెందుతాయి ఒకప్పుడు ఉన్నప్పుడు మనకు రాజధాని హైదరాబాద్ లో ఉన్నప్పుడు అందరూ అక్కడికి వెళ్ళేవాళ్ళం అటువంటిది ఇప్పుడు విశాఖపట్నం రాజధాని చేస్తే విజయవాడ నుంచి రావడం ఇబ్బందవుతుందని అలాగే హైకోర్టు కర్నూల్ లో ఉంటే విజయవాడ నుంచి వెళ్ళే ఇబ్బంది అని ఇటువంటి సాకులు చెప్పి విశాఖను రాజధానిగా రాకుండా అడ్డుకోవడం తగదన్నారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాల్లో వికేంద్రీకరణ ద్వారానే అభివృద్ధి సాధించాయని ఉదాహరణకు జమ్మూ కాశ్మీర్‌లో రెండు రాజధానులు ఉన్నాయని, హిమాచల్ ప్రదేశ్‌లో రెండు రాజధానులు ఉన్నాయని ఆమె తెలియజేశారు. విశాఖపట్నం విమానాశ్రయం నౌకాశ్రయం ఫార్మాసిటీ డెవలప్మెంట్ ఎస్ సి జెడ్ మరి విశాఖ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో జరిగాయని విశాఖ రాజధానిగా చేయడానికి తగినంత భూమి మరియు అంతర్జాతీయ విమానాశ్రయం కు సరిపడా భూములు ఉన్నాయని విశాఖను రాజధాని చేస్తే పక్కనే ఉన్న శ్రీకాకుళం జిల్లా ఇప్పటికే చాలా వెనుకబడి ఉన్న తరుణంలో మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు అమరావతి రాజధాని భూములు రైతులకు వారికి తిరిగి వారి భూమి ఇచ్చి తగిన పారితోషికం ప్రభుత్వం నుంచి చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు, నగర మహిళా అధ్యక్షురాలు సునంద దేవి, గాజువాక ఇన్‌ఛార్జ్ గొల్లపూడి సుబ్బారావు, దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హైదర్ అలీ సింకా పాల్గొన్నారు.

పేదలకు జగనన్న మరో వరం అమ్మ ఒడి

పేర్కొన్నారు. ప్రజల సర్వతోముఖాభివృద్ధికి నవరత్నాలు పేరిట అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి జగన్మోహనరెడ్డి రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు.

జనరంజకమైన జగనన్న పాలన కు ఆ దేవుని ఆశీస్సులు కూడా మెండుగా ఉన్నాయని ఈ కాలంలో వర్షాలు కురుస్తాయని, వెంటనే రైతు భరోసా అందిందని మంచి పాలనకు ఇంతకంటే తార్కాణం ఏమిటి అని అన్నారు. జిల్లా కలెక్టరు వి వినయ్ చంద్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సంక్రాంతి తరువాత నుండి విద్యా రంగంలో పెను మార్పులు వస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో కొత్తరూపు సంతరించుకున్నటున్నాయన్నారు. పాఠశాలల్లో తాగునీరు మరుగుదొడ్లు బల్లలు యూనిఫారంలు ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. పేదరికంలో ఉన్న తల్లులు తమ పిల్లలను చదివించు కోలేక పనిలో పెడుతున్నారని, దశాబ్దాలుగా ఉన్న సమస్యకు ముఖ్యమంత్రి పరిష్కరించారని చెప్పారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డా. బి వి సత్యవతి మాట్లాడుతూ అడగకుండానే అమ్మే నా పెట్టదనేది మన సామెత అని అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడగకుండానే అన్ని పెడుతున్నారని చెప్పారు. తల్లీ పిల్లల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జగన్మోహనరెడ్డికి చిరు కానుక గా ఏటికొప్పాక కళాకారులు 39;తల్లి- పిల్ల39; కొయ్యబొమ్మ ను తయారుచేసి ఇచ్చారని, దానిని ఆయనకు అందించవలసిందిగా కోరుతూ ఆమె కొయ్యబొమ్మ ను మంత్రి శ్రీనివాసరావుకు అందజేశారు. అంతకుముందు మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి రాజశేఖర్ రెడ్డి పటానికి పూల మాల వేశారు. అమ్మ ఒడి చెక్కును మంత్రి జిల్లాలోని తల్లులకు అందజేశారు. నాంది ఫౌండేషన్ వారు ఇచ్చిన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాయకరావు పేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికార మల్లికార్జున రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి సీతారామారావు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

సింహగిరి పై రేపు నృసింహ దీక్షల విరమణ కార్యక్రమం

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి నృసింహ దీక్షలు చేపట్టిన స్వాములు దీక్షలు రేపటి తో ముగియనున్న నేపథ్యంలో సింహగిరి పై రేపు దీక్షా విరమణ కార్యక్రమానికి సింహాచలందేవస్థానంఅధికారులు చేపట్టారు. ఇందులో భాగంగా ఆలయం ఉత్తర రాజగోపురం వద్ద ఎదురుగా యాగశాలను హోమగుండం ఏర్పాటు చేసి దీక్షా విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు కావున మాల విరమణ చేయబోవు స్వాములకు ఉదయం 8 గం ల నుండి దేవస్థాన వైదిక సిబ్బంది మాలవిరమణ చేసేదురు కార్యక్రమంలో భాగంగా 8:30 నుండి 9:30 వరకు హోమం 9:30 నుండి 10 వరకు పూర్ణాహుతి అనంతర 10:30 నుండి 11:30 వరకు శాంతి కళ్యాణం నిర్వహించెదరని కనుక స్వాములు పైన తెలిపిన సమయానికి అనుగుణంగా సింహగిరకొండపైకి చేరుకోవాలని స్వాములు కు ఉచిత రవాణా సౌకర్యం దూరపు ప్రాంతాలనుంచి ముందురోజు చేరుకొనే భక్తులకు ఉచితంగా వసతి భోజనము ఏర్పాటుచేస్తున్నట్టు స్వాములకు ఉచిత దర్శనం అన్నప్రసాదయు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజే యబడును అని అధికారులు తెలియజేశారు.

ఏ వి ఎన్ కళాశాలలో అమ్మ ఒడి కార్యక్రమం

విశాఖపట్నం : స్థానిక మిసెస్ ఏ వి ఎన్ కళాశాలలో ప్రభుత్వము ప్రతిష్ట గా భావించిన అమ్మ ఒడి కార్యక్రమం ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి యమ్ ఆర్ డి ఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలియజేశారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు లేదా కళాశాలలకు పంపించే ప్రతి నిరుపేద తల్లి బ్యాంక్ అకౌంట్ లో సంవత్సరానికి 15000 పడతాయి అని తెలియజేశారు. ఏ వి ఎన్ కళాశాలలో 400 మందికి, ఏవి ఎన్ స్కూల్లో 320 మందికి ఈ పథకం అందిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయ్ ప్రకాష్ తెలియజేశారు.

కళాశాల ఎన్సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ చీ. రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఏ వి ఎన్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట్రావు ఇంటర్ తరగతుల ఇంచార్జి డాక్టర్. ఏ ప్రభాకర్ అమ్మ ఒడి కార్యక్రమం యొక్క గొప్పదనాన్ని వివరించారు. అనంతరం లబ్ధిదారులకు అతిథులు రసీదు లను కలిగిన సర్టిఫికేట్ ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య సిహెచ్ మధుసూదన్ రావు, చీ. కృష్ణవేణి ,. అధ్యా పకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

సబ్బవరం : మండలం లోని బాట జంగాల పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సంబరాలు ప్రధానోపాధ్యాయుడు పీ .తమ్మారావు, పాఠశాల కమిటీ అధ్యక్షుడు టీ నూకరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ రంజాన్ సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మత సామరస్యం కోరుతూ కుల మత భేదం విడనాడి అందరూ సమానంగా ఉండాలి అన్నారు . ఈ సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులు సంక్రాంతి ముగ్గులు, భోగి మంటలు, హరిదాసు వేషధారణలతో అలరించి అలాగే ఆటపాటలతో, జానపద నృత్యాలతో పండగ లాగా ఘనంగా జరిగాయి, అలాగే పిల్లల తల్లిదండ్రులు కూడా పసందైన వంటకాలతో పండగ వాతావరణంలా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై .శిరీష, పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు వనం.అచ్చం నాయుడు, బి రామచంద్రం, పడాల శ్రీను, కాపుశెట్టి. వెంకట్ ,పోతుల సత్యనారాయణ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

40 వార్డులో పౌరసత్వ సవరణ చట్టం (సి.ఎ .ఎ) - 2019 పై అవగాహన

కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 40 వ వార్డు అధ్యక్షుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో గురువారం ఉదయం పౌరసత్వ సవరణ చట్టం (సి.ఎ .ఎ) - 2019 పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు .కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన బిజేపి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ ధానేష్ పాల్గొని వార్డులో ఇంటింటికీ వెళ్లి పౌరసత్వ సవరణ చట్టం పై అవగాహన కల్పిస్తు పలువురికి కరపత్రాలను పంపిణీ చేసారు .ధానేష్ మాట్లాడుతూ పౌరసత్వ సవరణ చట్టం 2019 ఇది కేవలం ఈ దేశానికి శరణార్థులుగా వచ్చినటువంటి పాకిస్థాన్ బంగ్లాదేశ్ ఆఫ్గనిస్తాన్ నుంచి వచ్చిన మైనారిటీలకు పౌరసత్వాన్ని ఇక్కడ ఉన్న ఎవరికీ పౌరసత్వాన్ని తొలగించేది కాదని తెలియజేశారు .

కార్యక్రమంలో బి గోపాల్ గారు దేవుడు , లక్ష్మి సాత్విక పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రతకోసం టవర్ ఎక్కినా కార్మికుడు

మధురవాడ : మహా విశాఖ జీవీఎంసీ నాలుగో వార్డు లో మారికవలస వైజాగ్ ఫుడ్ కంపెనీ కబేలా లో కాంట్రాక్టు కార్మికుడు రమేష్ రెడ్డి గురువారం ఉదయం సుమారుగా తొమ్మిది గంటల సమయంలో సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు, జిఎం సర్దిచెప్పడంతో తో సెల్ టవర్ దిగాడు, వివరాల్లోకి వెళితే గత ఐదు సంవత్సరాల నుండి లోకల్ గా ఉంటున్న సుమారుగా 35 మంది ఉద్యోగంలో చేరగా వారిలో కొంతమందిని గత రెండు సంవత్సరాల నుండి తొలగించారని ప్రస్తుతానికి 23 మంది మాత్రమే ఉన్నామని మిగతా వాళ్ళను కూడా తొలగిస్తారనే సమాచారంతో టవర్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేశానని తెలిపాడు, కార్మికులకు మద్దతుగా సి ఐ టి యూ కార్యదర్శి అప్పలరాజు, రాజ్ కుమార్ పాల్గొని కంపెనీ ఎదుట ఆందోళన నిర్వహించారు, యాజమాన్యం దిగి వచ్చి సమస్యను పరిష్కరించేవరకు, ఇక్కడే ఉంటామని సిఐటియూ అప్పలరాజు పేర్కొన్నారు సమాచారం అందుకొన్న పీఎంపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని యాజమాన్యంతో మాట్లాడి న్యాయం చేస్తామనడంతో కార్మిక సంఘాలు ఆందోళన విరమించారు.

జగనన్న అమ్మఒడి వారోత్సవాలు

విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజక్షవర్గం, 41వార్డు ఐటిఐ జంక్షన్ కప్పరాడ GVMC స్కూల్లో అమ్మడి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హతపొందిన తల్లులకు అమ్మబడి ద్రువీకరణ పత్రాలును విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు గారు అందజేశారు.ఈ కార్యక్రమంలో GVMC జోన్-4 కమిషనర్ సింహాచలం గారు,పక్కి దివాకర్,స్కూల్ సిబ్బంది,41వార్డు అధ్యక్షులు చల్లా ఈశ్వరరావు,నాంభాళ ఈశ్వరరావు, చిరంజీవి, మలిక్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు .

పాడి రైతుల అభివృద్ధే విశాఖ డైరీ ధ్యేయం

సబ్బవరం . పాడి రైతుల అభివృద్ధే విశాఖ డైరీ ధ్వేయమని పాల సొసైటీ అధ్యక్షుడు సబ్బవరపు. నరసింహమూర్తి అన్నారు. మండలంలోని అంతకపల్లి పంచాయతీలోని రావుల మ్మపాలెం గ్రామంలో విశాఖ డైరీ పాల సెంటర్- 2 కేంద్రంలోని పాల ఉత్పత్తి పాడి రైతులకు సంక్రాంతి నగదు బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల సొసైటీ అధ్యక్షులు సబ్బవరపు నరసింహమూర్తి పాల్గొని 101 మంది సభ్యులకు మూడు లక్షల 15 వేల నాలుగు వందలు ఒక్క రూపాయి నగదు బోనస్ ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ పాడి రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంది వీటిని సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులను కోరారు . పాడి రైతులకు ముందుగా సంక్రాంతి వచ్చిందని ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు.

విశాఖ డైరీ పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని, అలాగే పాడి రైతులు కూడా పాల ఉత్పత్తి ని పెంచి సొసైటీ అభివృద్ధి చెందే దిశగా ముందుకు అడుగులు వేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డైరీ సూపర్వైజర్ పి. గుర్నాథరావు, మాజీ సర్పంచ్ రోంగల దేముడుబాబు, పాలకవర్గ సభ్యులు, గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షుడు జక్కాన. సత్యనారాయణ, వేతన కార్యదర్శి జక్కాన శ్రీరామ్మూర్తి, సబ్బవరపు సూర్యనారాయణ సబ్బవరపు గాంధీ, సబ్బవరం దాసు, మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర నియోజక వర్గంలో అమ్మఒడి వారోత్సవాలు...

కంచరపాలెం : రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ.. అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తానని హామీనిస్తూ. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రజా సంకల్ప యాత్ర పూర్తయ్యి నేటికి ఏడాది. ఆ ప్రజా సంకల్పయాత్రలో తల్లులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సరిగ్గా అదే రోజున.. నేడు అమ్మఒడి పథకానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టడం హర్షనీయమని విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె రాజు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఉదయం విశాఖ ఉత్తర నియోజక వర్గం పరిధి 12వార్డు లలితానగర్, జ్ఞాననికేతన్ స్కూల్లో నిర్వహించిన అమ్మవడి వారోత్సవాలలో పాల్గున్న ఆయన కార్యక్రమంలో బాగంగా అర్హతపొందిన తల్లులకు అమ్మబడి ద్రువీకరణ పత్రాలును అందజేశారు. ఈసందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ జగనన్న అమ్మఒడిని గురువారం చిత్తూరు నగరంలో ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందన్నారు . చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, బడిబయట ఏ ఒక్క చిన్నారి ఉండకూడదనే గొప్ప లక్ష్యంతో.. పిలల్ని బడికి పంపే ప్రతి పేదతల్లికి అమ్మఒడి పథకంలో ఏటా రూ.15 వేల చొప్పున చేయూతనందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో వైఎస్ జగన్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి కార్యరూపమిస్తూ.. పిల్లల్ని బడికి పంపే దాదాపు 43 లక్షల మంది తల్లులకు అమ్మఒడిలో లబ్ధి చేకూరుస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నారన్నారని గుర్తు చేసారు .కార్యక్రమంలో కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది,పోతు సత్యనారాయణ, రేవతిరావు,రవిబాబు, తదితరులు పాల్గొన్నారు .

అమ్మఒడి కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు

విశాఖ సిటీ :- తోటగరువు, జిల్లాపరిషత్ పాఠశాలనందు, ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆశీల్ మెట్ట వారు నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం యొక్క కార్యక్రమాలలో భాగంగా అమ్మఒడి కార్యక్రమంలో తమ వంతు సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వై.యస్.ఆర్.సి.పి. నేత గొలగాని శ్రీనువాస్ , పాఠశాల హెచ్.ఎం. హేమలత తదితరులు పాల్గొని అమ్మఒడి పథకం ప్రయోజనాలను అక్కడకు విచ్చేసిన తల్లులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు క్యాంపుస్థలమును సందర్శించిన ప్రొఫెసర్ పి. హరనాధ్ ఆంధ్ర యూనివర్శిటీ, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ ప్రత్యేక శిబిరం కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ - 1 పి.ఓ. డావ పి.వి.రామ్, యూనిట్ - 2 పి.ఓ. కె.జి.కె. పట్నాయక్, యూనిట్ - 3 పి.ఓ. వి.ప్రవీణ, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అక్కరమాని విజయనిర్మల ముఖ్య అతిధిగా వచ్చారు. ఆదిత్య కళాశాలల ప్రిన్సిపాళ్ళు కె.కుమార్, డా కె.జగదీశ్వర రావు మరియు బి.వి.లక్ష్మిలు అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు శ్రీమన్నారాయణ, రహీమ్ ఫైర్ అండ్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు.

నేడు విద్యుత్ సరపరా ఉండని ప్రాంతాలు

మధురవాడ, మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రెవిన్యూ మిధిలాపురి వుడా కాలనీ, పిలకవని పాలెం, పాత మధురవాడ, బింద్రానగర్, ధర్మపురి కాలనీ, కార్ షెడ్, చాణక్యపురి లేఔట్, షిప్ యార్డ్ లేఔట్, తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజనల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విద్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలి పారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయి వైసీపి

విశాఖ ఉత్తర నియోజకవర్గం కె కె రాజు

కంచరపాలెం : మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని వైసీపి విశాఖ ఉత్తర నియోజకవర్గం కె కె రాజు పెర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 34 వ వార్డు పరిది డి.ఎల్ .బి గ్రౌండ్స్ వి.ఎన్ విశాఖ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వైఎస్సార్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. క్రీడల వల్ల సమాజంలో తగినంత గుర్తింపు లబిస్తుందన్నారు. కార్యక్రమంలో యల్లపు రఘురాం, 34వార్డు అధ్యక్షులు పైడి రమణ,స్వరూప్,గణేష్,జీవ,తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా గోదా కళ్యాణం

విశాఖపట్నం : అత్యంత విశిష్టమైన ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 11 న విశాఖ నగరం లోని ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో అత్యంత వైభవంగా గోదా కళ్యాణం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలియచేసారు. గురువారం నగరం లోని విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించించిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ మన హైందవ సంప్రదాయాన్ని ప్రస్తుత తరానికి అందించాలి అనే సంకల్పం తో రెండు రోజుల పాటు సంక్రాతి సంబరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో భోగిమంటలు, చిన్నారులకు భోగిపళ్లు, గొబ్బెమ్మలు, పులి వేషాలు, మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు సాంప్రదాయ వేషధారణ పోటీలు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ అనంత లక్ష్మి చే ఆధ్యాత్మిక ప్రవచనం, తదితర అద్భుత కార్యక్రమాలలో నగర వాసులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితమని, అందరూ ఆహ్వానితులేనన్నారు. ఇతర వివరాలకు 7036593129 నెంబర్ లో సంప్రదించవచ్చన్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ

నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం

(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

ఇ-టెండరు ప్రకటన

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/19-20/125**

1. ఎన్‌డి (వి) వద్ద ఒక సంవత్సరం పాటు సిఎస్‌ఎఫ్‌ఓ డిపార్ట్‌మెంట్ , 55 సిసి టివి సర్వైలెన్స్ కెమెరాలు మరియు పవర్ ఫెన్స్ కోసం ఎఎమ్‌సి కోసం డిజిటల్ సీల్డ్ టెండర్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా ఆహ్వానిస్తున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 66,300/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎన్ విభాగము వద్ద 13 జనవరి 2020/1030 గం.లకు **ఎంవైఎన్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **25 జనవరి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

davp 10702/11/0232/1920 **డిజిఎమ్ (ఆర్‌పి)**

విజయభాను సంపాదకీయం

మొదలవుతున్న రణరంగం

ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వచ్చే నెల ఎనిమిదిన జరుగుతాయని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడంతో అందరి ద ృష్టి ఈ రణరంగం వైపు మళ్ళింది. రెండు కోట్ల జనాభా కలిగిన ఢిల్లీలో కోటి 47 లక్షలకు పైగా ఓటర్లున్నారు. డబ్బు అసెంబ్లీ స్థానాలకు జరిగే ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. కొంతకాలంగా వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వచ్చిన నేపథ్యంలో ఢిల్లీ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇప్పటిదాకా ఢిల్లీలో ఆరు సార్లు ఎన్నికలు జరిగితే 2013లో కేజ్రీవాల్ నేత ృత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెరమీదికి వచ్చే దాకా కాంగ్రెస్, బీజేపీలే ముఖాముఖి పోటీలో తలపడుతూ వచ్చాయి. రాష్ట్రంగా ఏర్పడిన ఢిల్లీలో మొదటిసారి బీజేపీయే బోణీ కొట్టింది. ఆ తర్వాత కాలంలో షీలాదీక్షిత్ నేత ృత్వంలో కాంగ్రెస్ వరుసగా మూడుమార్లు అధికారాన్ని కైవసం చేసుకొని ప్రత్యేకతను చాటుకున్న ది. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించనిరీతిలో అవినీతి వ్యతిరేక ఉద్యమంతో పురుడు పోసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేసింది. కేజ్రీవాల్ నేత ృత్వంలో ఆప్ బలమైన రాజకీయపక్షంగా అవతరించి, కాంగ్రెస్ సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. అతి ఆదర్శంతోనో, పాలనానుభవం లేకనో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. జన్ లోక్‌పాల్ బిల్లు విషయంలో కాంగ్రెస్‌తో తలెత్తిన విభేదాలతో కేజ్రీవాల్ ఏడు వారాల్లోనే రాజీనా మా చేయాల్సి వచ్చింది. అది మొదలు ఢిల్లీ రాజకీయాలు ఎన్నికలు జరిగిన ప్రతిసారి ప్రత్యేకత ను చాటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జాతీయ ప్రధాన స్రవంతి రాజకీయాలు, వాటి ప్రభావాలు ఎలా ఉన్నా ఢిల్లీ ఎన్నికల పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొనటం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఢిల్లీ తన ప్రత్యేకతను, విశిష్టతనే చాటుతున్నది. గ్రామీణ ఓటర్లు, నిరక్షరాస్యుల సంఖ్య తక్కువ ఉండటం కారణం కావచ్చు జాతీయ రాజకీయాల ప్రభా వం ఏ మాత్రం పొడసూపని రీతిలో ఓటరు తీర్పు ఉండటం ఢిల్లీ ఎన్నికల ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. కేంద్రంలో తిరుగులేని మెజారిటీతో అధికారం చేజిక్కించుకుంటున్న బీజేపీ లోక్‌స భ ఎన్నికల్లో పొందిన ప్రజాదరణను, అసెంబ్లీ ఎన్నికల్లో చూపలేక చతికిలపడుతున్నది. 2014 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీ ఢిల్లీలోని ఏడు లోక్ సభస్థానాలనూ కైవసం చేసుకొని సత్తా చాటింది. 60కి పైగా అసెంబ్లీ సెగ్మెంట్లలో మెజారిటీ ఓట్లను సాధించి ఆధిపత్యాన్ని చూపింది. కానీ ఆ తర్వాత 2015లో ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం మూడు సీట్ల కే పరిమితమై కుదేలు కావటం రాజకీయ విశ్లేషణలకు అందని విషయంగా మారింది. కేజ్రీవాల్ నేత ృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం 2015 లో 54.3 శాతం ఓట్లతో ఏకంగా 67 స్థానాలు సాధించి తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తర్వాత రెండేండ్లకే జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 20 శాతం ఓట్లనే సాధించింది. నిరుటి లోక్‌సభ ఎన్నికల్లో 18 శాతం ఓట్లు మాత్రమే పొందటం గమనించదగినది. మరోవైపు షీలాదీక్షిత్ హయాంలో ఢిల్లీలో తిరుగులేనిశక్తిగా ఉన్న కాంగ్రెస్ ఆ తర్వాత తన ప్రాభవాన్ని కనబరుచలేకపోతున్నది. షీలాదీక్షిత్ మరణం కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తమకు ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒకరున్నారని చూపే స్థితి లేకపోవటం, కేజ్రీవాల్‌కు కలిసివచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుక, ఢిల్లీ పీఠాన్ని చేజిక్కించుకున్న తీరు విలక్షణమైనది. అన్నా హజారే నేత ృత్వంలో పురుడు పోసుకొని అంచెలంచెలుగా విస్తరించిన అవినీతి వ్యతిరేక ఉద్యమం దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అందరి ద ృష్టిని ఆకర్షించింది. సహజంగానే మధ్యతరగతి ప్రజలు, బుద్ధిజీవుల ఆదరణను పొందింది. ఆ నేపథ్యంలోంచే కేజ్రీవాల్ తెరమీదికి వచ్చారు. హజారే అనుచరుడిగా ఉంటూనే అవినీతి అంతానికి రాజకీయపార్టీ ఏర్పాటు ఆవసరాన్ని గుర్తించి, ఆప్‌ను స్థాపించారు. అవినీతి రాజకీయాలతో విసిగిపోయిన ప్రజలకు ఆప్ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి గా, కారుచీకటిలో కాంతిరేఖగా కనిపించింది. ఢిల్లీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి ఆహ్వానాలు అందాయి. కానీ కేజ్రీవాల్ కొద్దికాలంలోనే ప్రధాన అనుచరులైన ప్రశాంత్ భూషణ్, యోగేంద్రయాదవ్ లాంటి బుద్ధిజీవులు దూరం చేసుకోవటం, విధాన నిర్ణయాల్లో వ్యక్తికేంద్ర పోకడల మూలంగా ఆయన ప్రభ మసకబారింది. ఒక పంజాబ్ మినహా మిగతా రాష్ట్రాల్లో నోటా కన్నా ఆప్‌కు తక్కువ ఓట్లు లభించాయి. అయితే మిగతా రాష్ట్రాల సంగతెట్లా ఉన్నా ఢిల్లీ రాష్ట్రంలో కేజ్రీవాల్ అధికారం కాపాడుకోగలరా అనేదే ఆసక్తిదాయకమైన అం శం. లోక్‌సభ ఎన్నికలలో విజయదుందుభి మోగించిన రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పు డు మాత్రం బీజేపీ చతికిలపడుతున్న సందర్భమిది. ఇటీవల కొన్ని రాష్ట్రాలలో పుంజుకున్నప్పటి కీ కాంగ్రెస్ అధికారానికి రావడం అంత సులభం కాదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రభావం భవిష్య త్ రాజకీయాలపై తప్పకుండా ఉంటుంది.

పూడిమడకలో శ్రీ స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ఎంపీ

అచ్యుతాపురం : పూడిమడక శివారు కడపాలెం గ్రామంలో గురువారం స్వామి వివేకానంద విగ్రహాన్ని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు , అనకాపల్లి ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి దంపతులు ముఖ్య అతిధిలుగా హజరై అవిష్కరించారు . అంతక ముందు ఎమ్మెల్యే , ఎంపీలకు మహిళలు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు . శ్రీ స్వామి వివేకానంద స్వచ్చంద సేవా యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిరుపేదలకు బట్టలు , విద్యార్థులకు స్కూలు బ్యాగ్ లు , రక్త దాతలకు సర్టిఫికెట్ లు ఎమ్మెల్యే , ఎంపీల చేతులు మీదుగా అందజేశారు .

ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా యువజన అధ్యక్షులు లాలం రాంబాబు , మండల వైసిపి నాయకులు , ఆర్గనైజేషన్ సభ్యులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

విజయభాను క్యాలెండర్ ను ఆవిష్కరణ

విజయభాను క్యాలెండర్ ను ఆవిష్కరించిన సీనియర్ పాత్రికేయులు చందుపట్నాయక్,

అనంతగిరి : మండల కేంద్రంలో ఈరోజు గురువారం విజయ భాను దినపత్రిక క్యాలెండర్ ను అనంతగిరి ఏపీ యు డబ్ల్యూ జే వారి తో ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చందుపట్నాయక్ మాట్లాడుతూ విజయ భాను దినపత్రిక దిన దిన ప్రవర్ధన చెందుతుందని ఇది వరకు నాలుగు పేజీలు ఉండేది ఈరోజు 8 పేజీలతో ఆంధ్ర ప్రదేశ్ లోహరివిల్లులా తిరుగుతుందని అని అన్నారు కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ విజయభాను పత్రిక ఏజెన్సీ లో అన్ని మండలాల్లో ఉంటుందని పత్రిక కేలండర్ చాలా బాగా వచ్చిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పత్రికా సోదరులు,నగేష్, ప్రవీణ్, శ్రీనివాస్, నరేంద్ర, లక్ష్మణరావు, తిరుపతి, సుధా ,మదీనా, ప్రశాంత్, కుమార్, మదీనా, శివ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు

అమ్మఒడి పథకాన్ని హర్షిస్తూ కేక్ కటింగ్-ఆనందోత్సవ సంబరాలు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రవేశపెట్టిన జగనన్న అమ్మఒడి పథకం ఈరోజు ప్రారంభం సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ హైస్కూల్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజనీతిశాస్త్ర విభాగాధిపతి పేటేటి ప్రేమానందం గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారు విద్యారంగ అభివృద్ధికి, అందరికి విద్య అందటం కోసం "అమ్మఒడి" అనే బృహత్తర కార్యక్రమం ప్రవేశపెట్టారని, దీని ద్వారా విద్యారంగ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అక్షరాస్యత శాతం పెరుగుతుందని అన్నారు. విద్యార్థుల స్వచ్ఛందంగా "థ్యాంక్యూ సి.యం.సార్" అంటున్నారంటే అమ్మఒడి పథకం ఆవశ్యకత ఏ పాటిదో అర్థం చేసుకోవాలన్నారు. వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో, ఎవ్వరూ ప్రవేశపెట్టని బృహత్తరమైన అమ్మఒడి అనే పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో చదువుల విప్లవాన్ని సృష్టించారన్నారు. అమ్మఒడి పథకం ద్వారా డ్రాపౌట్స్ తగ్గి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించబడుతుందని, అందరూ చదువుకొనే ఆలోచన కలుగుతుంది. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 43 లక్షల మంది లబ్ధి పొందుతున్నట్లు వారు తెలిపారు. ఈ యొక్క పథకానికి 6300 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌ని దేశంలో అక్షరాస్యత స్థానంలో అగ్రగామిగా నిలుపుతారన్నారు.

మాజీమంత్రి నారాయణ వాస్తవాలు చెబితే స్వాగతిస్తాం

అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మాజీ మంత్రి నారాయణ అప్రూవర్‌గా మారి వాస్తవాలు చెబితే స్వాగతిస్తామని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ పిలుపునిచ్చారు. 29 గ్రామాల రైతులు ఆందోళన చేస్తున్నా నారాయణ కనిపించకపోవడంపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు. అమరావతిలో అక్రమాలు నారాయణ చెప్పాలనుకుంటే చెప్పొచ్చని, చంద్రబాబు నుంచి ఎలాంటి హానీ లేకుండా రక్షణ కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ గురువారం విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడారు. 'మాజీ మంత్రి నారాయణ కనిపించడం లేదు. ఆయన ఎక్కడ ఉన్నారో బయటకు రావాలి. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అమరావతి సీఆర్డీఏ పరిధిలో అప్పటి మంత్రి నారాయణ పని చేశారు. అమరావతి ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్నా ఆయన మాత్రం కనిపించడం లేదు. అసలు అమరావతిని ఇలా ఎందుకు నిర్మించారో మాజీ మంత్రి నారాయణ చెప్పాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడు నిన్న (బుధవారం) విజయవాడ బెంజ్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న సమయంలో ఆయన వెంట అనుచరులు తప్ప, రైతులెవరు మాకు కనిపించలేదు. ఒక అసాంఘిక శక్తిగా చంద్రబాబు కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల నుంచి దృష్టి మరల్చేందుకే బాబు యత్నించారు. రాష్ట్రానికి ఏదో అన్యాయం జరిగిపోతోందంటూ బాబు అండ్ కో బాగా నటించారు. కొనుకున్న భూములకు రేట్లు రావాలనేదే వారి తాపత్రాయం. అమరావతి జేఏసీ అంటే జాయింట్ యాక్షన్ కమిటీ కాదు.. జాయింట్ యాక్టింగ్ కమిటీ. ఎందుకంటే ఆ కమిటీలో ఉన్న వారంతా యాక్టర్లే. రాజధాని పేరుతో చంద్రబాబు ఎన్ని కోట్లు తిన్నారనేది ప్రతీ ఒక్కరికి తెలుసు. త్వరలోనే అన్ని విషయాలు బయటికి వస్తాయి. చంద్రబాబు మాట్లాడితే జైలుకి పంపండి అంటున్నాడు.. ఆయనకు ఆ కోరిక త్వరలోనే తీరనుంది. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. అమరావతి పేరిట కోట్ల రూపాయాల పెట్టుబడులు పెడితే మిగతా ప్రాంతాల్లో అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది.

మీ ప్రభుత్వ హయాంలో పట్టిసీమ పేరుతో ఎన్ని కోట్లు కుమ్మరించారో మాకు తెలియనది

కాదు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి చేయమని ఎన్నిసార్లు అడిగినా అప్పట్లో పట్టించుకోలేదు. చంద్రబాబు పట్టిసీమ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం దోపిడీ చేసింది. ఆయన తన అవసరాల కోసం రాజధాని భూముల రేట్లు పెంచేందుకే నానా యాగీ చేస్తున్నారు. విశాఖపై చంద్రబాబు, రామోజీరావు విషం చిమ్ముతూ అమరావతి కోసం ఆర్టికల్స్ రాస్తున్నారు. ఉత్తరాంధ్రపై చంద్రబాబుకు ఎందుకంత ద్వేషం? గత అయిదేళ్లలో టీడీపీ నేతలు విశాఖలో వేల ఎకరాలు దోచుకున్నారు. త్వరలో టీడీపీ నేతలు చేసిన అవినీతిని బయటపెడతాం. ఇక పవన్ కల్యాణ్ ఒక పొలిటికల్ కమెడియన్. ఆయనకు ప్రజలు వాతలు పెట్టినా ఇంకా కవాతు అంటున్నారు. అమరావతిలో జరుగుతున్న ఉద్యమం కేవలం 29 గ్రామాల సమస్యే. ఇది తెలుగు ప్రజల సమస్య కాదు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

సమయం

శ్రీ శివ

ఎంత మధురమో శివనామము
మధురాతి మధురము శివనామము
ఘనకీర్తి గలట్టి శివనామము
సుఖ శాంతులొసగు శివనామము
మునులు జనులు జపింము శివనామము
భవసాగరం దాటించు శివనామము
భక్తజనుల హృది నిండిన శివనామము
నాగాభరణ సందివాహనా
త్రిలోచనాయ త్రికాలనాథ
అంబాసహిత అపురూప దేవ
కైలాసవాస శ్రీ పార్వతీశ
అందరికీ ఆదిదేవుడా అందుకో మా వందనాలు

...కవితా రచన
చిటమనేని గంగరాజు
సెల్ నెం: 9866765232

పంచాంగం

మాసం : కార్తీక; తిథి : త్రయోదశి మ.12.11; విశాఖ రా.తె.4.11; ఉ.వ.9.39ల 11.16.

గురువారం 09-01-2020

a మేషం : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు.**b వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.**c మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచు రణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు.**d కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.**e సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవు తుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనిం చండి.**f కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవు తుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **g తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగులకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి.**h వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.**i ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. **j మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబ ట్టం కష్టమే.**k కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుక లలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.**L మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు.

భాష్యంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

- అలరించిన హరిదాసు కీర్తనలు - చిన్నారుల కోలాటం, భోగి మంటలు

విశాఖపట్నం, : భాష్యం విద్యా సంస్థలు సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించాయి.ఇక్కడ ద్వారకానగర్ ప్రధానశాఖలో గురువారం జరిగిన ఈ వేడుకల్లో చిన్నారులు భోగి మంటలు వేసి, హరిదాసు కీర్తనలతో పాటు గంగిరెద్దులతో ఝూఝూ బసవన్న అంటూ ఆధ్యంతం అలరించారు. గ్రామీణ సాంప్రదాయం ఉట్టిపడే విధంగా కోలాటంతో పాటు పలు జానపద గీతాలను లయ బద్ధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించి ఆకట్టుకున్నారు. సంక్రాంతి సంప్రదాయాలను నేటి తరాలకు తెలియచేసే విధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.సంక్రాంతి లక్ష్మికి పలు నైవైధ్యాలను సమర్పించి, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భక్తిభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ యూసీడీ పీడీ యాదగిరి శ్రీనివాస్,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను క్రమం తప్పకుండా ప్రతీ ఏటా భాష్యం విద్యాసంస్థలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు వలన విద్యార్థులకు పండగలు, గ్రామీణ ప్రాంతాల గొప్పతనం తెలిసివస్తుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంక్రాంతి పర్వదిన శు భాకాంక్షలు తెలియచేశారు.

భాష్యం విద్యా సంస్థల సీఈఓ ఎం.సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్. ఎం. ఎస్.రాధికాంబ, వైస్ ప్రిన్సిపాల్ జి. సతీష్‌తో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని సందడి చేశారు.

విద్యార్థినులకు బంగారు పతకాలు

కోటవురట్ల: రెజ్లింగ్ పోటీల్లో పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు స్వర్ణ పతకాలను సాధించారు. కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగిన సబ్ జూనియర్ రెజ్లింగ్ పోటీల్లో పి.ఝాన్సీ, విజయ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి స్వర్ణ పతకాలను అందించారని పిడి అచ్యుతరావు తెలిపారు. ఈ విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు రవిశంకర్, శ్రీనివాసరావు, తదితరులు అభినందించారు.

అమ్మఒడి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందం

పెద్దాపురం: జగనన్న అమ్మఒడి పథకం ద్వారా నియోజకవర్గంలో 10580 మంది విద్యార్థుల తల్లులకు రూ.15 కోట్ల 87 లక్షలు లబ్ధి చేకూరుతున్నట్లు సామర్లకోట పిఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కట్టమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి జోసెఫ్ అధ్యక్షతన జరిగిన జగనన్న అమ్మఒడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సామర్లకోట పిఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దవులూరి దొరబాబు మాట్లాడుతూ జగనన్న అమ్మఒడి పథకం ద్వారా పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది తెలిపారు.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి చదువులు చదువుకోవడానికి అవకాశం కల్పించగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి కంటే రెండడుగులు ముందుకు వేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక ప్రోత్సాహం అందిందాలని అమ్మఒడి కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 43 లక్షల మంది తల్లులకు తద్వారా 82 లక్షల మంది పిల్లలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు.పెద్దాపురం నియోజకవర్గంలో 10580 మంది విద్యార్థుల తల్లులకు రూ.15.87 కోట్లు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి తన పాదయాత్రలో 2 కోట్ల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గంలో భాగంగా నవరత్నాల కార్యక్రమాన్ని చేపట్టి 6 నెలల్లోనే ఎనభై శాతం అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు నాడు-నేడు కార్యక్రమం ద్వారా విడతల వారిగా పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే కట్టమూరు జడ్పీ ఉన్నత పాఠశాలను రూ.55 లక్షలతో అభివృద్ధిపరుస్తున్నామని చెప్పారు.

తాను కూడా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత విద్యను అభ్యసించి విదేశాల్లో ఉద్యోగాన్ని సాధించానని,ఈ పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే సంకల్పంతో పనిచేస్తున్నానని చెప్పారు.కట్టమూరు గ్రామం తన దత్తత గ్రామమని నియోజకవర్గ

గ్రామాలతో పాటు ఈ గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకువస్తానని తెలిపారు.ఈ గ్రామంలో మంచినీటి తన దృష్టికి తీసుకువచ్చారని, సంబంధిత అధికారులతో సంప్రదించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రతీ తల్లిదండ్రులు వారి పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముందు గాలిలోకి బెలూన్లు వదిలి అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందేమాతరం గీతంతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమం అనంతరం పెద్దాపురం,సామర్లకోట పట్టణము మరియు రూరల్ పాఠశాలల జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాలో జమైన సొమ్ము చెక్కులను దవులూరి దొరబాబు తల్లులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కట్టమూరు సొసైటీ అధ్యక్షురాలు రంగనాద్ రమాదేవి, పెద్దాపురం, సామర్లకోట ఎంపిడిఓలు రమణారెడ్డి, స్వప్న, సామర్లకోట ఎంఇవో విజయలక్ష్మి, కట్టమూరు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎమ్ సత్యవాణి, పెద్దాపురం తహశీల్దార్ పద్మావతి,దవులూరి సుబ్బారావు, నెక్కంటి సాయి,కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు,మేడిద దుర్గ,ఆవాల లక్ష్మీ నారాయణ, గోలి నారాయణ మూర్తి, మట్లపల్లి రమేష్,బాజీరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని మాపక ప్రమాణాలు పాటించాలి

సిఐటియు డిమాండ్

విశాఖపట్నం: ఫ్యాక్టరీల్లో అగ్ని మాపక ప్రమాణాలు పాటించాలని సిఐటియు పెద్దాపురం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఐటియుమండల కార్యదర్శి దాడి బేబి, నాయకులు డి. క్రాంతి కుమార్ ఒక ప్రకటన విడుదల చేసారు.

ఫ్యాక్టరీలో ఎక్కడా కూడా ఫైర్ సేఫ్టీ అగ్ని మాపక ప్రమాణాలు పాటించడం లేదని అన్నారు. దానికి ఉదాహరణే నిన్న సుదా ఆగ్రోలో జరిగిన ప్రమాదమని అన్నారు. కార్మికులు పని చేస్తుంటుంటారని వారి భద్రత ఏంటని ప్రశ్నించారు. కంపెనీలో అవసరమైన ప్రమాణాలు పాటించకపోతే ప్రధానంగా నష్టపోయోది కార్మికుల కుటుంబాలేనని అన్నారు. అనేక సార్లు అగ్ని మాపక ప్రమాణాలు పాటించాలని అగ్నిమాపక అధికారి తెలియజేసినా పట్టించుకోలేదంటే ఫ్యాక్టరీ యజమానులకు ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమౌతుందని అన్నారు. పెద్దాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏదో ఒక ప్రమాధం జరుగుతూనే ఉందని గుర్తు చేసారు. అగ్ని మాపక అధికారులు కంపెనీల ప్రమాణాలపై వెంటనే కంపెనీలు సందర్శించి పరిశీలించాలని అన్నారు. ప్రమాణాలు పాటించని కంపెనీలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

దేవరాపల్లి హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

దేవరాపల్లి : పాఠశాలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో ప్రభుత్వ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా జరిగాయి.

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోగి మంటలువేసి, సంక్రాంతి ముగ్గులు, అమ్మఒడి ముగ్గులను విద్యార్థులు అలంకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, చల్లా తతియ్యలు, దివీ శంకర్, మొల్లి కృష్ణ మూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకులను ముచ్చటగా మూడోసారి అవమానించిన ఎంఈఓ

వేములపూడి లోని అమ్మ ఒడి కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేయకుండా ప్రసంగాలు

నర్సీపట్నం: భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే తప్పటడుగులు వేయడంతో వేములపూడి లో ప్రారంభించిన అమ్మ ఒడి కార్యక్రమం హాస్యాస్పదంగా మారింది.గురువారంమండలంలోని వేములపూడి లో జ్యోతి ప్రజ్వలన చేయకుండా ప్రసంగాన్ని ప్రారంభించిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శెట్టి మోహన్ రావు తర్వాత సభ పూర్వకంగా క్షమాపణలు చెప్పారు.

మండల విద్యాశాఖ అధికారిణి సాయి శైలజ ఏ చిన్న కార్యక్రమమూ సక్రమంగా నిర్వర్తించలేరనే విషయం మరోమారు రుజువైందిని వైఎస్సార్సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ దగ్గరనుండి ఇంటి పేరు, ఊరు పేర్లు మార్చి నాయకులను ఆహ్వానించడంతో వారంతా అవమానానికి గురయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలోనే ఇదంతా జరగడంతో సౌమ్యుడైన ఎమ్మెల్యే తన అసహనాన్ని ముఖ కవళికలలోనే కనబరిచారు.అజ్ఞానం పోవాలని, చీకటి పొరల నుండి వెలుగులు ప్రసాదించాలని చేపట్టే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని మర్చిపోయి, నిర్లక్ష్యం చేసి ప్రసంగాన్ని ప్రారంభించిన ఘనత నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారిణికే చెందుతుందని అందరూ అన్నారు. సౌకర్యాలు సక్రమంగా లేక ఎండలోనే తల్లులు, విద్యార్థిని విద్యార్థులు మ్రగ్గిపోయారు. ఎమ్మెల్యే ప్రసంగం ప్రారంభానికి ముందు కొంతమంది వెళ్ళిపోతుంటే వారిని బ్రతిమిలాడి

కూర్చోబెట్టారు. ముఖ్యమంత్రి ప్రసంగం అవకుండానే అందరూ ఇంటిముఖం పట్టారు. దీనికి ముందే ఎమ్మెల్యే ప్రసంగం జరగడంతో నాయకులు అంతా ఊపిరి పీల్చుకున్నారు.

కార్యక్రమ నిర్వహణ పై పలువురు వైఎస్సార్ సీపీ నాయకులను వివరణ కోరగా, ఇంత నిర్లక్ష్యంగా, అసహ్యంగా , వేళాకోళంగా కార్యక్రమం నిర్వహించడం ఇప్పటివరకు ఎప్పుడూ చూడలేదు అన్నారు. గతంలో లో వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం,యూనిఫాం పంపిణీ వంటి విషయాలలో తన నిర్లక్ష్య ధోరణి బహిరంగ పరిచారని వారు విజయవాను ప్రతినిదికి తెలిపారు. ఇటువంటి

హెచ్ఎం,ఎంఈఓ లు విద్యార్థిని విద్యార్థులు ఏమి బోధిస్తారని వీరి పర్యవేక్షణలో పిల్లలు ఏమైపోతారో అనే ఆవేదన నాయకుల్లో వ్యక్తమైంది .ఎంతో ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గంలో ఎక్కడ చేపట్టకుండా, కేవలం నర్సీపట్నం మండలం వేములపూడి లో కార్యక్రమం ఏర్పాటు చేయడంతో నాయకులు ఇతర మండలాల నుంచి కూడా హాజరయ్యారు. అయినప్పటికీ మండల విద్యాశాఖ అధికారుణి నిర్లక్ష్యం కారణంగా అటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఇటు నాయకులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

నూతన ఎంపిడిఒ కార్యాలయ భవన ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: రూ.1.10కోట్లతో నిర్మించిన నర్సీపట్నం మండల పరిషత్ నూతన కార్యాలయ భవనాన్ని గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ భవనాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచిచామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మిశివజ్యోతి, ఎంపిడిఒ జయమాధవి, పిఆర్ డిఇ ప్రసాదరావు, ఎంపిడిఒ కార్యాలయ సూపరిండెంటెంటెంట్ రమణబాబు మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, శీరంరెడ్డి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో చారిత్రాత్మక మార్కులకు జగన్ శ్రీకారం

చదువుతోనే దేశాభివృద్ధి సాధ్యం
ప్రతీ ఒక్క పేద విద్యార్థి చదువుకోవడమే జగన్ లక్ష్యం
నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నర్సీపట్నం: విద్యావ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న అమ్మఒడి కార్యక్రమాన్ని నర్సీపట్నం మండలం వేములపూడి పాఠశాలలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి సాధించాలంటే ప్రతీ విద్యార్థి విద్యావంతులు కావాలన్నారు. ప్రతీ పిల్లవాడు ఉన్నత విద్యావంతులు కావాలన్నారు. బడికి వెళ్లి చదువుకోవాలని, అందుకు అనుగుణంగా ప్రతి తల్లి ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ పథకంలో ఏ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థి ప్రతి తల్లికి 15000 రూపాయలు అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఈ పథకానికి సంబంధించి 53 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. అవినీతికి తావులేకుండా ప్రతి తల్లికి నేరుగా బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతాయని తెలిపారు. తద్వారా ప్రతి తల్లిదండ్రులు జగనన్నకి అమ్మఒడి నిధులను పిల్లల విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థి తల్లులకు అమ్మఒడి చెక్కులను అందజేశారు. అనంతరం విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వేములపూడి మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, ఎంఇఒ జి.సాయిశైలజ, తహశీల్దార్ ఎంవి.శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం మోహనరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో ఘనంగా జగనన్న అమ్మఒడి కార్యక్రమం

చోడవరం: దేశంలోనే అత్యున్నతంగా రాష్ట్రాభివృద్ధి తో పాటు సంపూర్ణ అక్షరాశ్యత సాధించడమే ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం జరిగిన జగనన్న అమ్మఒడి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని సంక్రాంతి సంబంరాలు, అమ్మఒడి ఉత్సవాలు ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల కోట్ల రూపాయలతో సుమారు 3 లక్షల, 90 వేలమంది అమ్మఒడి కార్యక్రమం ద్వారా లబ్ధిపొందుతుండగా, జిల్లాలో 593 కోట్లు, చోడవరం నియోజక వర్గంలో సుమారు 30 కోట్లు విద్యార్థుల తల్లి దండ్రులు లబ్ధిపొందుతున్నారన్నారు. రాష్ట్రంలో 33 శాతం ఉన్న నిరక్ష్యరాశ్యతను సున్నా శాతానికి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందు కోసం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠవాలను ఇంగ్లీషు మీడియంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి.శేషగిరిరావు(వాసు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.పీడీవో దుర్గా శ్యామ్ సుందర్, ఎం.ఈవో పి.అచ్చుతరావు, వై.సీ.పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, పార్టీ నాయకులు శరగడం సిమ్మునాయుడు, వై.సిపీ టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, మారిశెట్టి శ్రీకాంత్,మూడెడ్ల శంకర్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు బొడ్డేడ సూర్యనారాయణ, పినబోయిన అప్పారావు యాదవ్,ఓరుగంటి నెహ్రూ, పోతల ప్రకాష్‌రావు, సూరిశెట్టి నాగదుర్గ గోవింద,జ్యోతుల నెహ్రూ,దేవరపల్లి కుమారి, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ శిరిశోళ్ల ఆదిగణపతినాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ శిరిశోళ్ల వరహాలు నాయుడు, కర్రి సత్యారావు, అన్నవరం పాల సంఘం కార్యదర్శి నూకునాయుడు,పాఠశాల

ఉపాధ్యాయులు శాస్త్రి, లక్ష్మి, సన్నిబాబు, గుడిమెట్ల సత్యనారాయణ,

లక్ష్మీపురంలో అంబరాన్నంటిన అమ్మఒడి, సంక్రాంతి సంబరాలు

చోడవరం-మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన అమ్మఒడి, సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని ఉత్సవాలను తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే ప్రదర్శించిన మయసభ దుర్యోధనుని ఏకపాత్రాభినయం, దింశా నృత్యాలు,చిన్నారుల కోళాటాలు, హరిదాసు ఏకపాత్రాభినయం, గంగిరెద్దు వేషధారణ, పుష్ప విలాపం, సోదమ్మ కబుర్లు ఎంతగానో అలరించాయి.

ఎమ్మెల్యే దృష్టికి స్థానిక సమస్యలు:-అమ్మఒడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మశ్రీ దృష్టికి లక్ష్మీపురం గ్రామ సమస్యలను పలువురు వివరించారు.

మాజీ సర్పంచ్ శిరిశోళ్ల ఆదిగణపతినాయుడు తదితరులు గ్రామానికి రోడ్డు విస్తరణ, మరమ్మత్తు పనులు చేపట్టాలని, చోడవరం కోణాం బస్సు లక్ష్మీపురం మీదుగా నడపాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా అదనంగా బాత్ రూమ్‌లు నిర్మాణాలు చేపట్టాలని, మంచినీటి బోరు వేయించాలని, క్రీడా మైదానంలో రన్నింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని కోరారు.

CHANGE OF NAME

I, BOHARA ASHOK KUMAR JAIN (Old Name)
S/O PRATAP CHAND JAIN
Residing at D.NO. 16-2-18/1, OFFICIAL COLONY, FIRST LANE, MAHARANIPETA, VISAKHAPATNAM, AP
changing my name from **BOHARA ASHOK KUMAR JAIN** (OLD Name) to **BOHRA ASHOK KUMAR JAIN** (New Name) S/O BOHRA PRATAP CHAND JAIN henceforth I am being called as BOHRA ASHOK KUMAR JAIN (New Name) for all purposes.

అరెస్టుకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ
నాయకులు కార్యకర్తలు ధర్నా

అనంతగిరి : మండల కేంద్రం అనంతగిరిలో ఈరోజు గురువారం చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్యమంత్రి ఇ చంద్రబాబునాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించి జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుజన్ని అప్పారావు మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిబాబు కార్యదర్శి ఇ ఆనంద్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కొట్యాడ అప్పారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం చాలా తప్పు అని శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిని పోలీసులు అదుపు లోకి తీసుకోవడం చేయడం అమానుషమని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం మాజీ పార్టీ అధ్యక్షుడు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనప్రాంతము అభివృద్ధే నా ఆశయం

అనంతగిరి : గిరిజనప్రాంతము అభివృద్ధే నా ఆశయం అరకు లోయ నియోజకవర్గం శాసనసభ్యుడు చెట్టి ఫాల్గుణ,, అనంతగిరి మండలంలో గల కాశీపట్నం పంచాయతీ కాశీపట్నం కేంద్రంలో ఈ రోజు గురువారం అరకు లోయ శాసన సభ్యులు శెట్టి ఫాల్గుణచేతులమీదుగా గ్రామ సచివాలయం శంకుస్థాపన జరిగింది ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు పాల్గొని ఆయన మాట్లాడుతూ అనంతగిరి మండలంలో 21 సచివాలయంలో మంజూరయ్యాయని ఒక సచివాలయం 35 లక్షల రూపాయలతో చేపట్టడం జరుగుతుందని మండలంలో 21 సచివాలయం మంజూరయ్యాయని అన్ని సచివాలయాలు ప్రారంభోత్సవం జరిగాయని అరకులోయ నియోజవర్గం అభివృద్ధి కి అన్ని విధాల పాటుపడతానని గిరిజనులకు ఏ కష్టం వచ్చినా నా దగ్గరికి వచ్చి వెంటనే తెలపాలని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన తెలిపారు ఈ రోజు 5061 మందికి అమ్మ ఒడి పథకం కింద డబ్బులు జమ అయ్యాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ జడ్పిటిసి దూరు గంగన్న ధర మండల మాజీ అధ్యక్షుడు శోభ వీరభద్రరాజు మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్ వైఎస్ఆర్సిపి నాయకులు భీమవరపుగంగులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు శెట్టి లక్ష్మణరావు, శివలింగం రామానాయుడు, 20 మంది కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి శాసన సభ్యులు సమక్షంలో పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో అనంతగిరి పంజాయతీరాజ్ ఎ.ఇ. మాణిక్యం, మండల విద్యాశాఖ అధికారి ఎల్.బి. వెంకటరావు, పాల్గొన్నారు.

ఘనంగా అమ్మ ఒడి కార్యక్రమం

అక్కయ్యపాలెం : జగన్నాధపురంలో ఉన్న జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో.. అమ్మ ఒడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మ ఒడి లబ్ధిదారుల పత్రాలను..పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు ఆశాదేవి విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు.. అనంతరం..పాఠశాలలో.. సంక్రాంతి సంబరాలను. అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగిరెద్దుల నాట్యాలు, డూడూ బసవన్నల సన్నాయి వాయిద్యాలు, హరిదాసుల సంకీర్తనలు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, గాలిపటాల సందడితో..సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. చిన్నారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి, వెంకటలక్ష్మి, మాధురి, లలితాంబ, జాయ్ సియా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

"పోస్కో" పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

విశాఖపట్నం : కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను జాయింట్ వెంచర్ పేరుతో దక్షిణ కొరియాకు చెందిన "పోస్కో" కంపెనీతో ఒప్పందం చేయబోతున్నది. దీనికి నిరసనగా జనవరి 8న నూరు శాతం స్టీల్ కార్మికులు సమ్మె చేశారు. గాజువాక ప్రాంతం బంద్ జయప్రదంగా జరిగింది. ఇది పోస్కో వ్యతిరేక పోరాటం. ఈ పోరాటం పోస్కోకు చెంపపెట్టు.

2019 నవంబరు 8వ తేదీన కేంద్ర స్టీల్‌శాఖామంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసినట్లు పత్రికలు ప్రకటించాయి. కేంద్ర ఉక్కుమంత్రి నవంబరు 9వ తేదీ విశాఖ స్టీల్‌ప్లాంట్ పర్యటించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 4 వేల ఎకరాల "పోస్కో ల్యాండ్"గా గుర్తించారు. పోస్కోతో ఒప్పంద విషాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలశాఖమంత్రి గౌతంరెడ్డి తేది.8-1-2020 ఒక ప్రముఖ దినపత్రికకు తెలిపినట్లు ప్రకటించారు. "పోస్కో"తో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఒప్పందం కోసం ప్రయత్నించినా దీనిని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. పోస్కో చరిత్ర అంతా అవినీతిమయం. భారతదేశంలో 2005 జూన్‌లో 25 మిలియన్ టన్నుల స్టీల్‌ప్లాంట్ నిర్మిస్తామని ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వంతో చేసిన ఒప్పందం అమలుచేయలేదు. 2008లో పశ్చిమబెంగాల్‌లో 10 మిలియన్ టన్నుల స్టీల్‌ప్లాంట్‌కు అదే గతిపట్టింది. ముఖ్యంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో పాత భూములు తీసుకొని స్టీల్‌ప్లాంట్‌లు నిర్మిస్తామనడం విడ్డూరంగా వుంది. దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థను అలా వుంచుతూ ప్రైవేట్ కంపెనీ నిర్మించిన దాఖలా లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కబ్జా చేయడానికి పోస్కో, బిజెపి ప్రభుత్వం కలిసి చేస్తున్న కుట్ర ఇది. గత 30 సంవత్సరాల నుంచి కేంద్ర కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు స్వంతగనులు సమకూర్చలేదు. నస్టాల్జోకినెట్టి ప్రైవేట్‌పరం చేయాలనే ప్రయత్నంలో భాగమిది. బిజెపి ప్రభుత్వం దూకుడుగా చేసే ఈ కుట్రను ఎదిరిస్తాం.

ఏ వి ఎన్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి జాతీయ యువజన ఉత్సవమునకు ఎంపిక అయిన ఏవి ఎన్ కళాశాలలో విద్యార్థి బి. శివ ప్రసాద్ డీఎస్సీ రెండవ సంవత్సరం ఎన్ పి ఎస్ గ్రూపుకు చెందిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్ టు విద్యార్థి జాతీయస్థాయిలో లక్నోలో నేటి నుండి 17 వరకు జరగనున్న యువజనత్సమునకు ఎంపిక అయినందుకు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ టు పిఓ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ రావ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి విజయ ప్రకాష్‌లు విద్యార్థిని అభినందించారు.

టిడిపి సమావేశం

భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ మరియు తగరపు వలస డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మరియు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ... అమరావతి రైతులు చేస్తున్న శాంతియుతమైన ధర్నాకు మద్దతు తెలుపు టకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేయడం సరికాదని సూచించారు . 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని, అందరూ ఆమోదయోగ్యమైన రాజధాని కాదని మూడు రాజధానులు ప్రకటించడం వెనుక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీచమైన ఆలోచన ఉందని తెలియజేసారు. 29వేల రైతులు 33 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇస్తే వారికి సంఘీభావం తెలియ జేయవ లసింది పోయి అనాలోచిత ఆలోచనతో మూడు రాజధానులు అని చెప్పి ప్రాంతీయ బేధాలు సృష్టిస్తున్నారని గంటా నూకరాజు తెలియజేశారు.

అమ్మఒడి పేరిటా బిసి., ఎస్.సి, ఎస్.టి., కాపు కార్పొరేషన్ లకు సంబంధించిన నిధులను దారి మళ్లించి ఆయా వర్గాలవారికి అన్యాయం చేస్తున్నారని ఆర్థిక వనరులను సృష్టించు కోలేని ప్రభుత్వం నేను ఎన్నడూ చూడలేదని, చంద్రబాబు నాయుడుగారికి మంచి పేరు వస్తుందనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతిలో రాజధాని ఏర్పాటుకు ఒప్పుకోలేదని అన్నారు.

.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బడిగంటం నీలకంఠం మాట్లాడుతూ... అధికారం లోకి వచ్చిన 6 నెలలకే 80 శాతం మంది ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని, ఇలాంటి సందర్భం నేనెప్పుడూ చూడలేదని చెప్పిరి. విశాఖపట్నం అభివృద్ధి చెందిన నగరమని చుట్టు పక్కల ఉండే ప్రభుత్వ భూములను అధికార పక్షం నాయకులు కబ్జా చేయడానికే విశాఖపట్నం లో ఎగ్జిక్యూటివ్ రాజధాని అని చెప్పి మోసం చేయడానికి పథకం చేశారని అన్నారు. తగరపు వలస ఎన్.సి.సెల్ అధ్యక్షుడు రవ్వ వెంకటరావు మాట్లాడుతూ. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి సామాన్యుల నడ్డివిరిచి రాష్ట్రం పరువుతీసే విధంగా పరిపాలన చేస్తున్నారని . ఏ ప్రభుత్వం అయినా ప్రజల మన్ననలు పొందాలని కానీ అతి తక్కువ సమయంలో ప్రజాభిమానాన్ని పోగొట్టుకున్న పాలన ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలకా నర్సింగరావు మాట్లాడుతూ.ప్రభుత్వం మీద ఎంత వ్యతిరేకత ఉందో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తేలిపోతుందని సవాల్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తగరపు వలస డివిజన్ జనరల్ సెక్రెటరీ గురుమూర్తి, నాయకులు పిట్టా సురేష్, కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, గిడుతూరి శ్రీనివాసరావు, నమ్మి శ్రీరామ్, ఊళ్ళ దుర్గారావు, దాసరి వెంకటేష్, రాజగిరి రమణ, కంచెర్ల కామేష్, గండిబోయిన పోలిరాజు , మురళి తదితరులు పాల్గొన్నారు.

సన్ స్కూల్‌లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

భీమునిపట్నం : భీమిలి, కీటిన్ పేట లో ఉన్న సన్ స్కూల్ లో గురువారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమాన్ని సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతాల శ్రీనివాస్, లక్ష్మీ లావణ్య లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన సాంస్కృతిక, సాంప్రదాయాలు నేటి తరానికి అందజేయాలని ఉద్దేశ్యం తోనే ఈ సంక్రాంతి సంబరాలు ప్రతీ ఏడాది జరుపుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం12.30 వరకు ఈ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 35ఈవెంట్స్ విద్యార్థుల తల్లిదండ్రులను అదర గొట్టాయి. భోగి రోజు జరుపుకునే భోగి మంటలతో ప్రారంభమయి, పులివేషాలు, కర్రసాము,కోలాటం,కోయడాన్స్, తప్పెడగుళు ళ,జాలరి, కోడిపందాలు, పేకాట రాయుళ్ళు,గాలిపటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలలో 312మంది విద్యార్థినీ ,విద్యార్థులు పల్గొన్నారు. ఈ సంబరాలు చూస్తుంటే పండగ ఈరోజే వచ్చిందా అన్నట్టు ఉంది. నేటి తరం వారు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చూస్తూ మరచిపోకుండా ఉంటారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ఎల్.ఎన్ మూర్తి, ఎ.ఓలు,ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మ ఒడి కార్యక్రమం

భీమునిపట్నం : భీమిలి మండలం సింగన బంద పంచాయితీ లో గల కృష్ణంరాజు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన అమ్మ ఒడి కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మ ఒడి పథకం అర్హులైన విద్యార్థులు కు సంబందించిన తల్లిదండ్రులకు నాయకులు విశాఖ జిల్లా నాగ వంశం అధ్యక్షులు గాడు శ్రీను - సింగన బంద మాజీ సర్పంచ్ మద్దిల వెంకట రమణ - భీమిలి మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు గాడు వెంకటప్పడు, నాయకులు గుడ్డాల ఎల్లయ్య, విద్యా కమిటి చైర్మన్ తుపాకుల అప్పచ్చి చేతులు మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

కన్నుల పండువగా ..... శ్రీస్వామి వివేకానందుని రధోత్సవం..

విశాఖపట్నం : అలరించిన..సాంస్కృతిక ప్రదర్శనలు ఘనంగా...సేవా కార్యక్రమాలు విశాఖ, వన్డాన్ ప్రాంతంలో ఉన్న... శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో... శ్రీస్వామి వివేకానందుని జయంతోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జయంతోత్సవాల్లో భాగంగా ఈ రోజు చేపట్టిన.. వివేకానందుని రధయాత్ర మహోత్సవం కన్నుల పండువంగా జరిగింది. కోలాటాలు, తప్పెట గుళ్లు, డ్రమ్స్ వాయిద్యాలు, వివేకానందుని నామస్మరణల నడుమ.. రధయాత్ర అత్యంత మనోహరంగా జరిగింది. ఈ సందర్భంగా.. ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రామకృష్ణమిషన్ కార్యదర్శి గుణేశానంద మహారాజ్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు డిప్యూటీ చీఫ్ లా ఆఫీసర్ కృష్ణబాపిరాజు కార్యక్రమానికి ముఖ్య తిథులుగా విచ్చేశారు. జెండా ఊపి వివేకానందుని రధయాత్రను ప్రారంభించారు.

అంతకుముందు విశాఖపట్నం పోర్టు ట్రస్టు డిప్యూటీ చీఫ్ లా ఆఫీసర్ కృష్ణబాపిరాజును. శాలువాతో గుణేశా నంద మహారాజ్ ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య తిథుల చేతుల మీదుగా కోలాటం కళాకారులను ఘనంగా సత్కరించారు. వివేకానందుని షీల్డులు, దుప్పట్లు అందజేశారు. సంస్థ ప్రతినిధులు చింతపల్లి పోతరాజు, డీఎస్.అగర్వాల్, అధ్యక్షుడు సూరాడ అప్పా రావు, కంటుముచ్చుతాతారావు, దూడరాజు, వాసుపల్లి ఉమాదేవీ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ఏసియస్ సమర్పిస్తోన్న అల్టిమా ప్రొటెక్ : కొత్తు టి.వి.సి.- ఇంటికి ల్యామినేషన్

విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణలోని వినియోగదారులు ఇప్పుడు సంప్రదాయం మరియు ఆధునికత సమాహార మైన డెకార్ ఓరియెంటేషతో పాటు ఎక్సీరియర్ పెయింట్లో వారి అంచనాలను సైతం నిజం చేసుకోవచ్చు.

ఈ రెండు ప్రాంతాల్లోని అనిశ్చితి వర్షపాతం మరియు తీవ్రంగా ఉండే ఎండలు లాంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగా, బయటి గోడలు తీవ్రమైన ప్రభావానికి గురవుతూ ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల నుంచి ఇంటి గోడలను రక్షించడం కోసం అల్టిమా ప్రొటెక్ లోని ల్యామినేషన్ గార్డ్ టెక్నాలజీ అనేది మీ ఇంటి మొత్తాన్ని ల్యామినేట్ చేయడం ద్వారా 10 సంవత్సరాలు సంపూర్ణ రక్షణ అందిస్తుంది.

రహదారి భద్రత సామాజిక బాధ్యతగా స్వీకరించాలి డి.ఐ.జి రంగారావు

శ్రీకాకుళం: రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని విశాఖపట్నం రేంజ్ పోలీసు డిప్యూటి ఇన్స్పెక్టర్ జనరల్ ఎల్ కె వి రంగా రావు పిలుపునిచ్చారు. వాహనాదులు, పాదాచారుల అవగాహనతోనే ప్రమాదాల నివారణ సాధ్యం అవుతుందని అన్నరు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను సంక్షేమంగా గుర్తంచాలని సూచించారు.

ఆంధ్ర స్టేట్ క్యారమ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు ప్రారంభం ..

కంచరపాలెం : ఆంధ్ర స్టేట్ క్యారమ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు 45 వ సబ్ జూనియర్ పాటు 48 వ సీనియర్ (పురుషులు మరియు మహిళలు) ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ క్యారమ్ ఛాంపియన్‌షిప్స్ 2019 - 20 2020 మద్దిలపాలెం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో గురువారం ఉదయం జరిగాయి . ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు చేతుల మీదుగా ఆంధ్రా స్టేట్ కేరమ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నీరజ కుమార్ సంపతి తొలుతగా జ్యోతి ప్రజలను కార్యక్రమంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు .అధికారులతో పాటు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో గత మరియు ప్రస్తుత సాధించిన వారందరికీ ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ఆంధ్రా స్టేట్ కారం అసోసియేషన్ అధ్యక్షుడు నీరజ్ కుమార్ సంపత్తి కార్యక్రమాన్నుద్దేశించి మాట్లాడారు .4 రోజులపాటు జరగనున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ చాంపియన్ షిప్ పోటీల్లో 13 జిల్లాల నుండి 400 మంది కారం క్రీడాకారులు పాల్గొంటారని ,బాలుర మరియు బాలికల సింగిల్స్ 5. సీనియర్ పురుషులు మహిళలు - సింగిల్స్ డబుల్స్ 6. వెటరన్ పురుషులు మహిళలు - సింగిల్స్ ఈ 4 రోజుల పాటు ఈ క్రీడల్లో పాల్గొంటారన్నారు .గెలుపొందిన విజేతలకు 12 వ తేదీన బహుమతులు ప్రధానం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు .వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిలో సత్కరించిన వారిలో తెలంగాణ నుండి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచినా ప్రపంచ ఛాంపియన్స్ ఎస్. అపూర్వా ,తెలంగాణ నుండి మాజీ ప్రపంచ ఛాంపియన్, కె. శ్రీనివాస్ (బి. రాధాకృష్ణన్ (టామీ నుండి గత ప్రపంచ ఛాంపియన్ ఎస్. దిల్లీ (తమిళనాడు నుండి గత జాతీయ ఛాంపియన్), పోతు రాజు (ఆంధ్రప్రదేశ్ నుండి గత జాతీయ వెటరన్ ఛాంపియన్) నిర్మల (తెలంగాణ నుండి 6 సార్లు జాతీయ ఛాంపియన్) లను సత్కరించారు .కార్యక్రమంలో డాక్టర్ ప్రీతి సంపత్తి సిహెచ్ జనార్ధన్ రెడ్డి ,ఎమ్మెస్కే హరిక తనుజ భవానీ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు ..

అమ్మఒడి పథకం చారిత్రాత్మక నిర్ణయం

నాతవరం: అమ్మఒడి పథకం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు అన్నారు. గురువారం నాతవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అమ్మఒడి పథకంను ప్రారంభించి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ పేద విద్యార్థిని తల్లి అకౌంట్‌కు రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం నిరుపేద తల్లులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పోలుపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న అమ్మ ఒడి పథకం, నాడు-నేడు పథకం ద్వారా విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి ప్రభుత్వం శ్రీకారం చుట్టారన్నారు. కావున ముఖ్యమంత్రి జగన్‌కు అందరూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందవన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి టి.అమృత కుమార్, వైసిపి నాయకులు పైల పోతురాజు, సునీల్ కుమార్, హెచ్ఎం శివ ప్రసాద్, పాల్గొన్నారు.

శ్రీ శ్రీ సాయి సరిగమప ఆధ్వర్యంలో మధురానగరంలో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం: సంక్రాంతి సంబరాల కార్యక్రమాలలో భాగంగా.. ప్రాథమికొన్నత పాఠశాల మధురానగరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలొ పిల్లల అల్లరి కేరింతల మధ్య అధుటంగా సాగాయి. కార్యక్రమంలో శ్రీ శ్రీ సాయి సరిగమప కుటుంబ సభ్యులు శివ,జ్యోతి, రమాదేవి, హరి, రమణమ్మ పాల్గొన్నారు. కొలాటాల్టొ రంగవల్లికలాతో...భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి.శివ.. హరి నృత్యం చేస్తూ విధ్యార్థులలొ కొత్త ఉస్థాహాన్ని నింపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాద్యాయులు దేవుడుబాబు, ప్రధాన ఉపాద్యాయులు కృష్ణారావు. ఇరు పాఠశాలల ఉపాద్యాయ సిబ్బంది. విధ్యార్థులు. ..వారి తల్లి తండ్రులు ఉత్థహంగా సంక్రాంతికి స్వాగతం పలుకుతూ.సంబరాల్లో పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వరం అ మ్మఒడి

మొదటి పేజీ తరువాయి

అమర్ నాథ్ కోరిక మేరకు శంఖు స్థాపన చేయడానికి అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి మానసపుత్రిక నవరత్నాల లో ప్రతిష్టాత్మకమైన అమ్మఒడి పదకాన్ని ప్రారంభించడానికి గురువారం కృష్ణదాస్,పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో కలసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి కృష్ణ దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్గీయ రాజశేఖరరెడ్డి వుమ్మడి రాష్ట్రంలో ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తియని చెప్పారు. వారి కుమారుడు ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పాదయాత్రలో ప్రతిఒక్క పేద వాడి గుండెచప్పుడు ను విన్న ఏకైక నాయకుడు అన్నారు. హ నవరత్నాలు పథకం లో ఉన్న ముఖ్యమైన అమ్మ ఒడి పథకం రాష్ట్రంలో ఏటా రూ వీడియో. 6 వేల 500 కోట్లు తల్లుల అకౌంట్ లోకి నేరుగా వెళ్లే విధంగా ,అవినీతికి ఆస్కారం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి దే అని చెప్పారు. నియోజక వర్గంలో అమ్మ ఒడి పథకాన్ని కి 30 కోట్లు నిధులు మంజూరు చేశారని చెప్పారు. మాటతప్పని, మడమ తిప్పని నేత జగనని చెప్పారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం దశలవారీగా నిషేధించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముందుగా రాష్ట్రంలో బెల్టుషాపులు లేకుండా నిషేధించారని తెలిపారు. నేడు చేసిన శంకుస్థాపన తో వంతెన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. శాసనసభ్యులు అమర్నాథ్ ఎన్నికల హామీ ప్రకారం నేడు ఈ వంతెనకు శ్రీకారం చుట్టారు అని తెలిపారు. ఐదు సంవత్సరాల కాల పరిమితిలో ప్రతి ఒక్క హామీ పూర్తిచేసి మీ ముందు నిలబడతారని చెప్పారు. పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ఈరోజు ఎంతో శుభదినం సంక్రాంతి పండుగ వాతావరణం ముందుగానే కూడా చేరింది అని చెప్పారు అని చెప్పారు. దోనెల మీద శారదా నది పై ప్రయాణానికి నేడు స్వస్తి పలకడం కోసం నేడు శంఖుస్థాపన జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అందించిన అమ్మ ఒడి పథకం తల్లిదండ్రులకు ఒక వరం అని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యాధికుల ను చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని వినియోగించు కోవాలన్నారు. సభాధ్యక్షులు శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గం లో కనింకోట గ్రామానికి 15 లక్షలతో హౌసింగ్ కాలనీ డ్రైనేజ్, పూసల వీధి లో ఐదు లక్షలతో సామాజిక భవనం బజార్ వీధి లో ఐదు లక్షలతో రామాలయ నిర్మాణం, గవరపేట లో 10 లక్షలతో కమ్యూనిటీ హాల్ , బోర్లు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తుచ తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ప్రతి పాఠశాలలో ఈనెల 21 నుంచి నాణ్యమైన భోజనం పెడతామని పౌష్టిక ఆహార పథకం ప్రవేశ పెడతామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టారని, జగన్మోహన్ రెడ్డి పాలనలో కేవలం ఆరు నెలల్లోనే 30 నుండి 40 ప్రజా సంక్షేమ పథకాలు పెట్టారన్నారు.

గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటుద్దాం

పార్టీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు

జగదాంబ: మహానగరంలో జరగబోవు గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో కైవశం చేసుకుని సత్తా చాటే సమయం అసన్నమైందని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పలు పరిణామాల దృష్ట్యా, ప్రాంతీయ పార్టీల స్వార్థ పూరిత రాజకీయాలతో ప్రజలు విసుగు చెందుతున్నారని ఈ తరుణంలో విశాఖ నగరంలో కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో ప్రజల తరపున పోరాటాలు చేయవల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క సభ్యులు సమన్వయంగా పనిచేసి వార్డు స్థాయిలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ రానున్న గ్రేటర్ ఎన్నికలలో గెలుపునే కోరుతూ పనిచేయాలని పార్టీ నాయకులకు సంకు వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంఐఎస్ గుడివాడకు సన్మానం

అచ్యుతాపురం : జగనన్న అమ్మవడి కార్యక్రమంలో మండలంలో ప్రభుత్వ , ప్రవేటు పాఠశాల విద్యార్థులను లబ్ధిదారులుగా చేయడంలో కృషి చేసిన ఎం ఐ ఎస్ గుడివాడ సంతోష్ కుమార్ ను యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల వనరుల కేంద్రంలో ఘనంగా సన్మానించారు . మండల విద్యాశాఖధికారి సి ఆర్ కె దేవరాయల్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు , సభ్యులు ఉన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం : బొత్స

అమ్మ ఒడి పథకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని, గతంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని, అమ్మ ఒడి పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని చెప్పారు. అయితే ఈ పథకంపై కొన్ని మీడియా చానల్స్, కొన్ని పత్రికలు ఇష్టానుసారంగా విమర్శలు, దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి బొత్స తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు ఒక్కరే విపక్ష నేత కాదని, ఏ పార్టీ మీద తమకు కోపం లేదని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. విపక్షాలు తమ స్వార్థం కోసం ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని, ప్రభుత్వ పథకాలు అమలు ప్రతిపక్షానికి నచ్చడం లేదని అన్నారు

జగన్ పాలన జనరంజకం

పరవాడ అమ్మఒడి కార్యక్రమంలో అదీప్

పరవాడ:పేదలుకు కూడా చదువు అందించడము కోసము జగన్ మదిలో పుట్టిన అద్భుతమైన పథకము అమ్మఒడి పథకమనీ పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు.మండలకేంద్రమైన పరవాడలో మండలవిద్యాశాఖాధికారిణి సునీత అద్యక్షతన నిర్వహించిన అమ్మఒడి కార్యక్రమానికి స్థానికశాసనసభ్యులు అన్నంరెడ్డిఅదీప్ రాజ్ ముఖ్యఅతిథిగా హజరై అయన చేతులుమీదగా ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరము అయన మాట్లడుతూ జగన్ ప్రజలు కోసము నవరాత్నలు పథకాలు ప్రవేశపెట్టారుఅనీ అందులో అతి ముఖ్యమైనది అమ్మఒడి పదకమనీ అన్నారు.పేదప్రజలు చదువులు కోసము జగన్ మదిలో పుట్టిన అద్భుతమైన పథకము ఈఅమ్మఒడి పథకమనీ కొనియాడారు.ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరావు,ఎమ్ పిడిఒ కరుణాకుమారి,వైసిపి సిఇసిసభ్యులు పైలశ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు ,ఎఫ్ సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు,మాజీఎంపిటిసి సభ్యులు కూండ్రపుసీతారామయ్య, వైసిపి యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టిశేఖర్ ,పైలహరేష్ , బండారురామారావు, బురదరాజు,బూసఅప్పలరాజు,పైలటివి అప్పారావు,కోనరామారావు, కావలివాసు ,బొద్దపుచిన్నారావు,గొర్లి గోపి,యమ్ కిరణ్ చందు,ఒమ్మిఅర్జున్ ,పల్లాఅప్పారావు, కలవలపల్లి సత్యనారాయణ తథితర్లు పొల్గొన్నారు.

11న క్రైస్తవ ఆత్మీయ పురస్కారాల ప్రదానం

- పోస్టర్‌ను ఆవిష్కరించిన ద్రోణంరాజు

విశాఖపట్నం: వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న ప్రతిభావంతులకు ఈ నెల 11న క్రైస్తవ ఆత్మీయ పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు క్రైస్తవ ఆత్మీయసభ ప్రధాన నిర్వాహకులు చెన్నా సంగీతరావు తెలిపారు. గురువారం సాయంత్రం డాక్టర్స్ కాలనీలో ఉన్న వివిఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు తన నివాసంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చెన్నా సంగీతరావు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు చినవాల్తేరు రెల్లివీధిలో ఏర్పాటు చేయనున్న సభలో విశాఖ లోక్‌సభ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, వివిఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, వైకాపా నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, ఇటీవలే నియమితులైన ఎ.పి.రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు తదితరులకు క్రైస్తవ ఆత్మీయ పురస్కారాలతో ఘనంగా సత్కరించనున్నట్లు వివరించారు. అనంతరం క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలాపన, అపోస్తిలిక్ ఫెయిత్ మినిస్ట్రీస్ బ్రదర్ యనమల జాన్ ఐజాక్ ఆశీర్వాద ప్రసంగం ఉంటుందని చెన్నా సంగీతరావు వెల్లడించారు. ఈ సభకు అధిక సంఖ్యలో హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఘంటసాల క్రీడా, సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, వైకాపా 18వ వార్డు అధ్యక్షులు మధుపాడ రవికుమార్, నిర్వాహకులు చిన్నంనాయుడు, పి.నరేష్, మహమ్మద్ యాసీన్‌లు పాల్గొన్నారు.

వెన్నలపాలెం ఎసిమండపానికి సామాగ్రికోసము ఎన్టీపిసికి వినతి

పరవాడ:వెన్నెలపాలెం ఏసీ కళ్యాణమండపానికి సోలార్ విద్యుత్ యూనిట్ ,పబ్లిక్ టాయిలెట్స్ మరియు కిచెన్ షెడ్ గురించి పెందుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు ద్వారా ఎన్టీపిసి ఎజిఎమ్ (సియస్ అర్) కు ప్రతిపాదన లేక అందించారు. ఈ కార్యక్రమంలో లో మండల పార్టీ ఇంచార్జ్ బైలపూడి జయరాం,మాజీ మండల అధ్యక్షులు శ్రీ పైలా అప్పలనాయుడు (జూనియర) ,స్థానిక బూత్ కన్వీనర్ పైలా వాసుతథీతర్లు పాల్గొన్నారు.

హెరిటేజ్ పాడిరైతులకు సంక్రాంతి బోనస్ పంపిణి



అచ్యుతాపురం : హెరిటేజ్ పాడిరైతులకు మేనేజర్ కూండ్రపు శేషు గురువారం సంక్రాంతి బోనస్ పంపిణి చేశారు.

మండలంలో దొప్పెర్ల గ్రామంలో హెరిటేజ్ పాడిరైతులు 60 మందికి రూ. 2 .75 లక్షలను పంపిణి చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ పాడిరైతులకు సంవత్సరానికి రెండు సార్లు బోనస్ పంపిణి చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి పాటు పడుతుందన్నారు .ఈ కార్యక్రమంలో పాలసంఘం అధ్యక్షుడు కె వెంకటరావు , కె సరోజిని , గణేష్ తదితర పాడిరైతులు పాల్గొన్నారు.

ఇమ్యునో థెరపీ విధానంలో కేన్సర్ చికిత్స సాధ్యం

గీతం సదస్సు లో హెూమి బాబా కేన్సర్ ఆస్పత్రి డైరక్టర్

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ జీవశాస్త్ర విభాగంలో గురువారం జాతీయ సదస్సు "న్యూ హరిజన్స్ ఇన్ న్యూట్రిషన్, హెల్త్, ఎన్విరాన్‌మెంట్ " ను ప్రిన్సిపాల్ కన్సల్టెంట్, డాక్స్ కన్సెల్టెన్సీ సర్వీసెస్ బాలకుమార్ మారిత ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ సమాజానికి సైన్స్ దిక్సూచి లాంటిదని, సైన్స్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులలో పుస్తక పరిజ్ఞానంతో పాటు వివిధ పరిశోధన అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలు ప్రధానంగా కాలుష్యం, నీటివనరుల లభ్యత, శక్తి అవసరాలు, కేన్సర్ వంటివి పరిశోధనాంశాలు కావాలని అప్పుడే శాస్త్ర విజ్ఞాన ప్రగతికి అర్థం అని పేర్కొన్నారు. ప్రతి సామాజిక అవసరానికి సైన్స్‌లో పరిష్కార మార్గం ఉంటుందని, విద్యార్థి దశ నుంచే శోధనాత్మక దృష్టిని అలవరచుకోవాలని పేర్కొన్నారు. శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచడం ద్వారా కేన్సర్ పై పోరాడే శక్తిని ఇవ్వడంతో పాటు కేన్సర్‌కుచికిత్స అందించడంపై పరిశోధనలు చురుకుగా సాగుతున్నాయని, దీనిని ఇమ్యునోథెరపీ విధానంగా అందుబాటులోకి తేనున్నామని విశాఖలోని హెూమి బాబా కేన్సర్ ఆస్పత్రి మరియు పరిశోధనా కేంద్రం డైరక్టర్ డాక్టర్ డి.రఘునాధరావు పేర్కొన్నారు. ఇమ్యునోథెరపీ విధానంలో శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెరగడానికి అవసరమైన ఔషధాలను రోగికి అందించడం ద్వారా కేన్సర్ నియంత్రణ సాధ్యపడుతుందన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పలు టీకాలు (వ్యాక్సిన్)లు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. ఇమ్యునోథెరపీపై జరుగుతున్న పరిశోధనల ద్వారా భవిష్యత్తులో సురక్షిత చికిత్సా విధానంలో కేన్సర్ చికిత్స అందించవచ్చునన్నారు. కేర్ ఆస్పత్రి హృద్రోగ శస్త్ర చికిత్సా నిపుణుడు డాక్టర్ పి.వి.సత్యానారాయణ మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారాన్ని అందించడం ద్వారా కేన్సర్‌ను నియంత్రించవచ్చునన్న దిశగా పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఏటా 3.4 శాతం వరకు మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. కేన్సర్‌ను ప్రాధిమిక దిశలో గుర్తించడం, జన్యు పరమైన చికిత్స అందించిడం వంటి అంశాలు ఆశించిన ప్రయోజనాలు ఇవ్వడం లేదన్నారు.

జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) శాస్త్రవేత్త డాక్టర్ పి.సుర్యనారాయణ మాట్లాడుతూ పోషకాహార లోపాలు పట్టణాలలో నివశించే 56.85 శాతం మంది వృద్దులలో అధికమన్నారు. పట్టణాలలో 'డి' విటమిన్ లోపం వివిధ రోగాలకు దారితీయడం గుర్తించామన్నారు. దేశంలో జాతీయ పోషకాహార పధకాలను సమర్థంగా అమలు చేయాల్సి ఉందన్నారు. మహత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ వి.మురళీ కృష్ణ మాట్లాడుతూ ఆహరపు అలవాట్లలో మార్పు, శారీరక వ్యాయమం లేకపోవడం, సూర్యరశ్మికి ఎక్కువగా గురివావడం వంటి పర్యావరణ అంశాలు కేన్సర్ రోగుల శాతాన్ని పెంచుతున్నాయన్నారు.

సరిఅయిన జీవనశైలిని అనుసరించడం ద్వారా కేన్సర్ బారిన పడకుండా చూడవచ్చునన్నారు.

ఈ కార్యక్రమం మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రి, ఇన్వరాన్‌మెంట్ మరియు బయోటెక్నాలజీ విభాగాల అద్వర్యలో జిరిగింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ మళ్ళ రామారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరి ప్రొఫెసర్ ఆర్.జ్ఞానప్రసూణ, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ లో కొత్త థియేటర్లు సందడి...

మధురవాడ : అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న మదురవాడ లో ఎంటర్టైన్మెంట్ రంగం కూడా అదే రీతిగా అభివృద్ధి దిశగా ముందుకెళ్తుంది. ఇందులో భాగంగా గురువారం సినీ పోలీస్ పేరిట నాలుగు థియేటర్లు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాసరావు చిత్రం తో ఈ థియేటర్లను రిమోట్ ద్వారా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు . శెరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ లో ఈ థియేటర్లను నిర్మించి ప్రజల ముందుకు తెచ్చినందు సినిపోలిస్ యాజమాన్యాన్ని ,సిబ్బందిని మంత్రి అభినందించారు. రాన్నున్న రోజుల్లో సినీ పరిశ్రమను ఇక్కడకు వొచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు, ఈ ప్రాంతంలో ఈ థియేటర్లు మహా అద్భుతమని కితాబిచ్చారు ఎగ్జిక్యూటివ్ కాపిటల్ గ మారనున్న ఈ ప్రాంతంలో మరింత గుర్తింపు లభించింద అన్నారు. అలా ఒక్కో రీతిలో తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకుని ముందుకెళ్తున్న ఈ ప్రాంతంలో నేడు ఎంటర్టైన్మెంట్ రంగంలో కూడా మరో అడుగుముందూకేసింది. ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు కొన్ని థియేటర్లు ఒక సినిమా హాలు మాత్రమే ఉండేది. విడుదలైన కొత్త సినిమాలు చూడాలంటే సిటీకి వెళ్లాలిసిన అవసరం లేదు, ఇక్కడ శ్రీకన్య సినీ గ్లిట్జ్ సినిపోలిస్ పేరిట అత్యాధునిక పద్ధతుల్లో ప్రేక్షకులకు అనువుగా వుండే విధంగా నాలుగు థియేటర్లను నిర్మించారు.బయట చూసేందుకు ఎంత అందంగా,మోడరన్ గా ముస్తాబయి కనిపిస్తుందో,లోపల కూడా అంతకంటే అందంగా థియేటర్లను తీర్చిదిద్దారు.ఈ థియేటర్ల లుక్ చూసిన ప్రేక్షకులు కూడా సంభ్రమాశ్చ ర్యాలకు లోనయ్యారు.గత ఐదేళ్లతో పోల్చుకుంటే ఇక్కడి జనాభా కూడా రెండింతలు పెరిగింది. . సినీపోలీస్ మేనేజింగ్ డైరెక్టర్ శేషుబాబు మాట్లాడుతూ ఏడాది కాలంలో లో దీనిని నిర్మించామని సినీ ప్రేక్షకులకు అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేశామన్నారు, కార్యక్రంలో ఎవీ=కూ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, చోడవరం ఎంఎల్ఎ ధర్మాంశ్రీ, ఎచ్చర్ల మాజీ ఎంఎల్ఎ కొండ్రు మురళి, సినీ రచయత కోన వెంకట్, కొయ్య ప్రసాద్ రెడ్డి , 5 వార్డ్ ప్రెసిడెంట్ పోతిన శ్రీనివాసరావు, కృష్ణ మూర్తి పాత్రుడు, సూరిబాబు, పీవీజీ అప్పారావు, అల్లాడి లింగేశ్వర రావు, పోతిన హనుమంతరావు , థియేటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్టు నిరసిస్తూ టీడీపీ ధర్నా

విశాఖపట్నం : అభివృద్ధిపథంలో నడిచే రాష్ట్రాన్ని అరాచకంగా మార్చారని టీడీపీ ఎమ్మెల్యేలు విమర్శించారు. చంద్రబాబు సహా, రైతుల అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా గురు వారం అర్బన్ జిల్లా ఆధ్వర్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అర్బన్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆరోజు స్వచ్చందంగా అమరా వతి నిర్మాణం కోసం వారి భూములను త్యాగం చేశా రని, అటువంటి వారిని భయాందోళనలకు గురి చేస్తు న్నారని అన్నారు. అమరావతిని మూడు రాజధానిలుగా విడగొట్టడం వలన అమరావతి నిర్మాణ నష్టం రూ. 73వేల కోట్లను ఏ విధంగా పూడిస్తావ్ అని ఎమ్మెల్యే వాసు పల్లి ప్రశ్నించారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, జగన్ పాలన పూర్తిగా కక్షపూరితంగా ఉందని అన్నారు. ప్రజావేదికను సైతం కూల్చివేసి కక్షపూరిత పాలన మొదటిలోనే చూపించారని విమర్శించారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని నిర్మాణానికి 30వేల ఎకరాలు కావాలన్న జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినతర్వాత మాటమార్చా రన్నారు. వైజాగ్ ప్రజలు రాజధానిని కోరుకోవడం లేదని, ప్రజల్లో ఉన్న అనేక భయందోళన నేపథ్యంలో ఏమీ మాట్లాడకుండా వెనుతిరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా తీరుమార్చుకోవాలన్నారు. చివరికి జేఏసీ కార్యాలయాన్ని అర్ధరాత్రి పోలిసులతో తాళాలు వేయించి ఎక్కడక్కడ రైతులను, ప్రతిపక్ష నేతలను ప్రశ్నించే హక్కులేకుండా అడ్డుకోవడం దారుణ మన్నారు. ఆ రోజు మీరుచేసిన పాదయాత్రలో చంద్రబాబు నాయుడు మీకు రక్షణ కల్పిస్తేనే విజయవంతంగా చేయలిగారని గుర్తుచేసు కోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, టీడీపీ నాయకులు చోడేపట్టాభి వెంకటరామ్, నజీర్, అబ్దుల్ చిన్నరెహ్మాన్, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

జగనన్న అమ్మఒడి వారోత్సవాలు

విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం,34వార్డు సలిగ్రామపురం పోర్టు స్కూల్లో అమ్మడి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హతపొందిన తల్లులకు అమ్మబడి ద్రువీకరణ పత్రాలును విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు గారు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ చొక్కాకుల వెంకటరావు, జోన్-4 కమిషనర్ సింహాచలం గారు, స్కూల్ సిబ్బంది,34వార్డు అధ్యక్షులు పైడి రమణ, నాంభాళ ఈశ్వరావు, చొక్కాకుల రామకృష్ణ,హరిపట్నాయక్, విజయ్,సన్ని, తదితరులు పాల్గొన్నారు.

పన్నీర్ సెల్వం, స్టాలిన్‌లకు కేంద్రం షాక్

న్యూఢిల్లీ : తమిళనాడు ఉపముఖ్య మంత్రి పన్నీర్ సెల్వం, డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్‌లకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇరువురు నేతలకు కల్పిస్తున్న వీఐపీ భద్రతను తొలగిస్తున్నట్టు తెలిపింది. వారికి ఇకపై కేంద్ర బలగాల రక్షణ ఉండబోదని గురువారం అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం పన్నీర్ సెల్వంకు వై ప్లస్ కేటగిరి, స్టాలిన్‌కు జెడ్ ప్లస్ కేటగిరిల రక్షణ కల్పిస్తున్నారు.

అక్షర ప్లే స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

కంచరపాలెం : జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవధార ప్రాంతంలో వున్న అక్షర ప్లే స్కూల్ లో గురువారం ఉదయం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ఈమేరకు హరిదాస్ వేష ధారణ సంప్రదాయ దుస్తులతో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో బాగంగా స్కూల్ ప్రాంగణంలో బోగి మంటలు వేశారు. కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్స్ ఫాల్ ఎస్ . మందాకిని పర్యావేక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గున్నారు.

వినియోగదారులకు ఎస్‌బీఐ శుభవార్త

ముంబై : దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. గృహ కొనుగోలుదారులకు భరోసా కల్పించడంతోపాటు రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిచ్చేందుకు 'సప్నా ఆప్‌కా, భరోసా ఎస్‌బీఐ కా' అనే పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. దీని ప్రకారం ఎస్‌బీఐ బ్యాంకులో హెూమ్ లోన్ తీసుకున్న వారికి గడువు లోగా ప్రాజెక్టు పూర్తికాకపోతే డబ్బు వాపస్ ఇస్తామంటోంది. 'రెసిడెన్షియల్ బిల్డర్ ఫైనాన్స్ విత్ బయ్యర్ గ్యారంటీ (ఆర్‌బీబీజీ)'గా తీసుకొస్తున్న ఈ పథకాన్ని తొలుత ముంబై నగరంలో ప్రారంభించింది. ఈ మేరకు ఇప్పటికే సన్ టెక్ డెవలపర్స్ సంస్థతో ఎస్‌బీఐ ఇప్పటికే ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తమ ఈ పథకం వల్ల అటు గృహ కొనుగోలుదారులు, ఇటు బిల్డర్లకు అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని ఎస్‌బీఐ చైర్మన్ రజనీష్ కుమార్ మీడియాకు వెల్లడించారు.

ఇది దేశ రియల్ ఎస్టేట్ రంగంపై బలమైన, సానుకూల ప్రభావాన్ని చూపిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. ముంబైలో ప్రారంభించిన ఈ పథకాన్ని క్రమంగా ఈ దేశవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. రేరా, జీఎస్టీ, నోట్ల రద్దు వంటి అంశాల నేపథ్యంలో గృహ కొనుగోలుదారులకు సమయానికి ప్రాజెక్టులను అందించటంతో పాటు, వారి డబ్బులు ఇరుక్కుపోకుండా ఈ కొత్త పథకం రక్షణ కల్పిస్తుందని రజనీష్ కుమార్ భరోసా ఇచ్చారు. ఎన్నో ఆశలతో సొంతింటి కల సాకారం కోసం బ్యాంకురుణాలు తీసుకొని మరీ సొమ్మును పలు రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులుపెట్టి, అవి సమయానికి పూర్తికాక మధ్యలో నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నవినియోగదారులకు పరిష్కారంగా ఈ పథకాన్ని తీసుకొచ్చినట్టు బ్యాంకు తెలిపింది. ఈ పథకం గరిష్టంగా రూ 2.5 కోట్ల విలువ ఉన్న గృహాలకు వర్తిస్తుంది. అలాగే ఈ పథకంలో చేరే బిల్డర్లు తమ ప్రాజెక్ట్ పూర్తిచేసేందుకు సుమారు రూ 50 కోట్ల నుంచి రూ 400 కోట్ల వరకు రుణాలను పొందవచ్చు. బిల్డర్ గడువులోగా వినియోగదారునికి ఇంటిని అందించలేకపోతే దానికి సంబంధించిన ప్రిన్సిపల్ అమౌంట్ ను బ్యాంకు తిరిగి చెల్లిస్తుంది. ఈ పథకం బిల్డర్ నుంచి ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇచ్చేంత వరకు అమల్లో ఉంటుంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com